




www.vishalabharati.com
epaper:vishalabharati.com

సోమవారం, హైదరాబాద్
19.08.2024
సంపుటి:2 సంచిక:304


# విశాల భారతి

తెలుగు దిన పత్రిక



# ఆత్మీయ రక్షణే .. రక్షాబంధన్

నేటి రక్షా బంధన్

- అన్నాచెల్లెళ్ల అనుబంధానికి రాఖీ ప్రతీక.
- రాఖీలతో వెల్లువిరియనున్న ప్రేమానురాగాలు
- మార్కెట్లో కనువిందు చేస్తున్న రాఖీలు
- కొనుగోలు చేసేందుకు నిమగ్నమైన అక్క చెల్లెలు

**వనపర్తి, విశాలభారతి:**

అన్నా.. చెల్లి.. అక్క, తమ్ముడు వినడనికైనా పిలవడానికైనా నాలుగే వరసలు.. కష్టసుఖాల్లో జీవితాంతం ఒకరికొకరు అండగా ఉంటామనే ధీమానిచ్చే బంధాలు నూరేళ్ల నిండు జీవితానికి కొండంత భరోసానిచ్చే అనుబంధాలు. అడుగడుగునా సంరక్షణను చాటే నమ్మకాలు, ముక్కోటి దేవతలు ముచ్చటపడే రక్తసంబంధాలు, ప్రతి అడుగులోను అండగా ఉంటామని, రక్షణగా నిలుస్తామని అభయమిచ్చే అన్నదమ్ముల చేతికి అక్క చెల్లెలు కట్టే ధైర్యపు దారాలే రక్షా బంధనాలు... వెలకట్టలేని ప్రేమానురాగాలకు విదదీయలేని బంధాలకు ప్రతీక రాఖీ రాఖీ పౌర్ణమ సందర్భంగా విశాల భారతి ప్రత్యేక కథనం...

సోదరబంధానికి ప్రతీక రాఖీ..రక్షాబందన్ సోదర సోదరీ ప్రేమానురాగాలకు ప్రతీక. ఇంటిల్లిపాది చేసుకునే ఆత్మీయ వేడుక. మానవసంబంధాల విలువలను పెంచే దీపిక. రక్తసంబంధీకులు లేకున్నా మనకోసం అండగా నిలిచే ఆప్తులనే సమాజం అందిస్తుంది. అలాంటి వారికి రాఖీలు కట్టి సోదర భావాన్ని పెపొందించుకునేందుకు రాఖీ పౌర్ణమి మంచి శుభసూచకం. మానవ సంబంధాలను పటిష్టం చేస్తూ సోదర ప్రేమకు ప్రతిరూపంగా నిలిచే రక్షాబంధన్ సాంప్రదాయ బద్ధమైన మన విలువలను ఉట్టిపడేలా చేస్తుంది. ప్రస్తుత సమాజంలో మానవ విలువలు మంట కలిసిన పోతున్న తరుణంలో రాఖీ పౌర్ణమి విశిష్టతను చాటు చెబుతుంది. పవిత్ర శ్రావణమాసంలో పౌర్ణమి వేళ వచ్చే ఈ రక్షాబంధన్ పండుగ కు అక్క చెల్లెలు సిద్ధమయ్యారు.

**సాంప్రదాయాలు వేడుకల్లో ఒకటైన రక్షాబంధన్.**

రక్షాబంధన్ పర్వదినాన అక్క చెల్లెలు రాఖీని దేవుని ముందు ఉంచి

..మిగతా 2 లో



# విజయానికి, నమ్మకానికి క్షత్రియులు మారుపేరు

- కష్టపడే గుణం వల్లే వాళ్లు సక్సెస్ అవుతున్నారు
- ప్రభాస్ తెలుగు సినిమా స్థాయిని పెంచారు
- రాజులు ఏ రంగంలోకి వచ్చినా రాణిస్తారు
- ఫ్యూచర్ సిటీలో రాజులు పెట్టుబడి పెట్టాలి
- మేం సహకరిస్తాం: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**విశాల భారతి,స్టేట్ బ్యూరో:**

కష్టపడే గుణం కారణంగా క్షత్రియులు ఎక్కడైనా సక్సెస్ అవుతున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. నమ్మకానికి, విజయానికి క్షత్రియులు మారుపేరని కొనియాడారు. హైదరాబాద్‌లో క్షత్రియ సేవా సమితి ఆదివారం నాడు (ఆగస్టు 18న) నిర్వహించిన అభినందన సభలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా టాలీవుడ్ స్టార్ హీరో ప్రభాస్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. క్షత్రియ సామాజిక వర్గానికి చెందిన టాలీవుడ్ నటుడు ప్రభాస్ తెలుగు సినిమా ఖ్యాతిని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లారని ప్రశంసించారు. టాలీవుడ్, బాలీవుడ్ రేంజ్ దాటి హాలీవుడ్ కు పోటీ ఇస్తున్న నటుడు ప్రభాస్ అన్నారు. ప్రభాస్ లేకుండా బాహుబలి క్యారెక్టర్ ఊహించలేం అన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి.. దివంగత నటుడు కృష్ణంరాజుతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. దక్షిణాదిన కర్ణాటక, తెలంగాణ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించి అధికారంలో ఉందని, ఈ విజయాల్లో బోసురాజు

..మిగతా 2 లో



# శాంతిభద్రతలపై అలర్ట్ గా ఉండండి

- ప్రతి రెండు గంటలకు ఓ సారి నివేదిక ఇవ్వండి
- రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం కీలక ఆదేశాలు

**విశాలభారతి, నేషనల్ బ్యూరో:**

కోల్‌కత్తా ఘటనపై దేశవ్యాప్తంగా ఇంకా ఆందోళనలు కొనసాగుతూనే ఉన్నాయి. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఇప్పటికే 24 గంటల పాటు వైద్య సేవలు నిలిపివేసింది. పలు రాష్ట్రాల్లో వైద్యులు విధులు బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే కేంద్ర ప్రభుత్వమూ అప్రమత్తమైంది. మహిళా వైద్యుల భద్రతకు సంబంధించి ప్రత్యేక ప్యానెల్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చింది. ఇప్పుడు కేంద్ర హోంశాఖ అన్ని రాష్ట్రాలకూ కీలక ఆదేశాలు జారీ చేసింది. ఆయా రాష్ట్రాల్లో శాంతి భద్రతలు ఎలా ఉన్నాయో ప్రతి రెండు గంటలకోసారి అప్‌డేట్ ఇవ్వాలని తేల్చి చెప్పింది. అన్ని ప్రభుత్వాలూ అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేసింది. ఇప్పటికే పలు రాష్ట్ర ప్రభుత్వాలు రిపోర్ట్స్ పంపుతున్నట్టు సమాచారం. ఆగస్టు 16వ తేదీ నుంచే ఈ నివేదికలు పంపుతున్నట్టు తెలుస్తోంది. ఇప్పుడు అధికారికంగా హోంశాఖ ఆదేశాలు ఇచ్చింది. ప్రతి రిపోర్ట్‌ని సరైన సమయానికి పంపించాలని చాలా గట్టిగా చెప్పింది. కోల్‌కత్తా డాక్టర్ కేసులో ఎక్కడో రాష్ట్రాలకు, కేంద్రానికి మధ్య కమ్యూనికేషన్ గ్యాప్ వస్తోందని

..మిగతా 2 లో



## జేఎంఎంలో అవమానాలు ఎదుర్కొన్నా

- అందుకే పార్టీ మారాలని భావిస్తున్నా
- నా ముందు ఇప్పుడు రెండు మార్గాలున్నాయి
- నా జీవితంలో కొత్త అధ్యాయం ప్రారంభం కాబోతున్నది
- జేఎంఎం నేత చంపయీ సోరెన్

**విశాలభారతి,నేషనల్ బ్యూరో:**

త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న వేళ ఝార్ఖండ్ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. మాజీ ముఖ్యమంత్రి, జేఎంఎం నేత చంపయీ సోరెన్ భాజపాలో చేరతారంటూ వస్తోన్న వార్తలపై ఆయన క్లారిటీ ఇచ్చారు. పార్టీలో ఎన్నో అవమానాలు

..మిగతా 2 లో


# ట్రైనీ డాక్టర్ హత్యాచారం కేసు సుమోటోగా స్వీకరించిన సుప్రీంకోర్టు

- ఇద్దరు న్యాయవాదుల లేఖపై స్పందించిన సీజేఐ
- నిందితుడికి మానసిక పరీక్షలు చేయనున్న కోర్టు

**విశాలభారతి, నేషనల్ బ్యూరో:**

దేశంలో సంచలనం రేపిన కోల్‌కతా ట్రైనీ డాక్టర్ హత్యాచార ఘటనలో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఆర్‌జి కర్ వైద్య కళాశాలలో జరిగిన ట్రైనీ డాక్టర్ హత్యాచార ఘటనకు సుప్రీంకోర్టు సుమోటోగా స్వీకరించింది. మంగళవారం (ఆగస్ట్ 20) ఈ కేసు మీద భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ జరపనుంది. ట్రైనీ డాక్టర్ హత్యోదంతంపై దేశవ్యాప్తంగా ఆగ్రహజ్వాలలు, నిరసనలు పెల్లుబికుతున్న వేళ.. సర్వోన్నత న్యాయస్థానం ఈ కేసును సుమోటోగా స్వీకరించింది. అయితే ఈ కేసును సుమోటోగా స్వీకరించాలంటూ ఇద్దరు న్యాయవాదులు సీజేఐకు

..మిగతా 2 లో






## హైదరాబాద్‌లో పాపన్న గౌడ్ విగ్రహం

- ప్లేస్ చూసి ప్లాన్ రెడీ చేయండి
- ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో నాలెడ్జ్ సెంటర్లు
- బడుగు బలహీన వర్గాల పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

..మిగతా 2 లో

# బీఆర్ఎస్ పేరు ఎత్తితేనే జనం రాళ్లతో కొడుతున్నారు

- అటువంటి పార్టీని మేమెందుకు విలీనం చేసుకుంటాం
- అవినీతి, కుటుంబపార్టీలకు బీజేపీ దూరం
- రైతుల కోసం బీజేపీ కొట్లాడుతోంది
- కేసీఆర్ ప్రస్థానం కాంగ్రెస్ లో మొదలైంది
- అందుకే ఇప్పుడు ఆ పార్టీలోకే వెళ్తారేమో..
- కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్

..మిగతా 2 లో



# రుణమాఫీ పేరుతో రైతులను మోసం చేశారు

- ఖర్గే, రాహుల్ గాంధీకి కేటీఆర్ లేఖ
- 40 శాతం మందికే రుణమాఫీ అయింది
- షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

ఎన్నికల సమయంలో రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి, ఇప్పుడు షరతుల పేరుతో కేవలం 40 శాతం మందికి మాత్రమే రుణమాఫీ చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రాష్ట్రంలో రైతులకు జరుగుతున్న అన్యాయం గురించి, రుణమాఫీ అవకతవకల గురించి కాంగ్రెస్ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే, రాహుల్ గాంధీలకు కేటీఆర్ లేఖ రాశారు. రూ.40 వేల కోట్ల రుణమాఫీ అని చెప్పి, కేవలం రూ.17 వేల కోట్లకు పైగా రుణమాఫీతో రైతులను నట్టేట ముంచారని ఆరోపించారు. రైతులందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. లక్షల మంది రైతులు ఇప్పటికే

..మిగతా 2 లో



## ఇండియన్ కోస్ట్ గార్డ్

- డైరెక్టర్ జనరల్ రాకేశ్ పాల్ కన్నుమూత
- గుండెపోటుతో హఠాన్మరణం

..మిగతా 2 లో



# విజయానికి, నమ్మకానికి క్షత్రియులు మారుపేరు

మొదటిపేజీ తరువాయి

కీలక పాత్ర పోషించారని కొనియాడారు. కర్ణాటక, తెలంగాణ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయంలో బోసురాజు కీలక పాత్ర పోషించారని కొనియాడారు. ఈ సందర్భంగా దివంగత సినీనటుడు కృష్ణంరాజుతో ఉన్న అనుబంధాన్ని రేవంత్‌రెడ్డి గుర్తు చేసుకున్నారు.

**రాజులను చట్ట సభల్లోకి తీసుకుంటాం..**

"నాకంటే గొప్పవాళ్లు వేదిక ముందు వినయంగా ఉన్నారు. అదీ క్షత్రియుల గొప్పతనం, కొంపల్లిని పెద్ద నగరంగా చేసింది క్షత్రియులే. మీడియాలో కూడా రాజులే రాణిస్తున్నారు. వారు ఏ రంగంలోకి వచ్చినా రాణిస్తారు. కృష్ణంరాజు పేరు లేకుండా తెలుగు సినిమా పేరు చెప్పలేం. ఆయన మన మధ్య లేకపోవడం చాలా బాధాకరం. బాలీవుడ్‌లో సత్తా చాటిన దర్శకుడు రామ్‌గోపాల్ వర్మ నాకు మంచి మిత్రుడు. హాలీవుడ్ రేంజ్ సినిమా బాహుబలిని ప్రభాస్ లేకుండా ఊహించలేం. రాజులను చట్ట సభల్లోకి తీసుకోవాలనే ఆలోచన ఉంది. తొలుత పార్టీలో అవకాశం ఇస్తాం..తర్వాత ఎమ్మెల్యేగా అవకాశం కల్పిస్తామని మాట ఇస్తున్నా. విశ్రాంత ఐఏఎస్ శ్రీనివాసరాజును ప్రభుత్వ సలహాదారుగా నియమించాం.. వారి ద్వారా మీరు నన్ను కలవొచ్చు. అల్లూరి సీతారామరాజు, కుమరం భీం స్ఫూర్తితో కొన్నేళ్లుగా పోరాడి ప్రభుత్వం ఏర్పాటు చేశాం. ఫ్యూచర్ సిటీలో రాజులు పెట్టుబడులు పెట్టండి.. మా ప్రభుత్వ సహకారం ఉంటుంది. క్షత్రియ భవన్ కోసం తెలంగాణ ప్రభుత్వం సహకరిస్తుంది. మళ్లీ క్షత్రియ భవన్‌లో కలుద్దాం" అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. విజయానికి, నమ్మకానికి క్షత్రియులు మారుపేరు అన్నారు.

# ఆత్మీయ రక్షణే .. రక్షాబంధన్

మొదటిపేజీ తరువాయి

ప్రత్యేక పూజలు చేసి తనను అన్ని విధాలుగా రక్షణగా నిలవాలని కోరుకుంటూ రాఖీని సోదరుడికి కట్టి నుదుటిన సింధూర తిలకం దిద్దుతారు. ఇదంతా పురాతన కాలం నుంచి సాంప్రదాయానికి ఒక వరవడిగా చెప్పుకోవడం పూర్వీకుల గొప్పతనం. కానీ మారుతున్న కాలంతో ప్రాశ్చత్య ధోరణి వల్ల ప్రేమానురాగాలకు దూరమైన పరిస్థితులు మన కళ్ళకు కనిపిస్తున్నాయి. ప్రేమాభిమానాలను సంతరించుకోవడం జరిగింది. గత ఏడాది రాఖీ పర్వదినాన సోదరులకు హెల్మెట్ ఇస్తూ, నువ్వు సురక్షితంగా ఉంటేనే మాకు సంరక్షణ కల్పిస్తామని అక్క చెల్లెల్లు కోరుకుంటున్న పరిస్థితులు మనం చూస్తూనే ఉన్నాం. కరోనా లాంటి విపత్త పరిస్థితుల్లో మరికొందరు శానిటైజర్లు, మాస్కులు బహుమతిగా ఇచ్చారు.

**రాఖీ షాపుల్లో సందడి**

పట్టణ గ్రామీణ ప్రాంతాలలో తమ సోదరులకు ఆత్మీయులకు రాఖీ కట్టేందుకు మహిళలు షాపుల్లో సందడి చేశారు. రాఖీ పండగ సాంప్రదాయ పండుగలో ఒకటిగా చెప్పుకునే పండగ. అక్కచెల్లెళ్ల వారి స్తోమతలను బట్టి రాఖీలను కొనుగోలు చేసి నువ్వే నాకు సంరక్షణ బాధ్యత గా నమ్మి ప్రేమానురాగాలను పంచుతున్న అక్కచెల్లెళ్లకు రక్షాబంధన్ పండుగ ఆనందాన్నిస్తుంది. పండుగను పురస్కరించుకొని చాలామంది అక్క చెల్లెలు సొంత ఊర్లకు ప్రయాణాలు సాగిస్తున్నారు. ఎన్ని ఇబ్బందులు ఎదురొచ్చినా రక్షాబంధన్ పండుగ రోజు తన ఆత్మీయ సోదరులకు రాఖీ కట్టేందుకు ఎన్నో ప్రయాసలు పడుతుండడం మరెన్నో చూస్తుంటాం.

# జేఎంఎంలో అవమానాలు ఎదుర్కొన్నా

మొదటిపేజీ తరువాయి

ఎదుర్కొన్నందునే ప్రత్యామ్నాయం కోసం చూడాల్సి వచ్చిందన్నారు. అయితే, భాజపాలో చేరికపై స్పష్టత ఇవ్వనప్పటికీ తన ముందు మూడు మార్గాలున్నాయంటూ సుదీర్ఘ లేఖ విడుదల చేశారు.

"పార్టీలో ఎన్నో అవమానాలు ఎదుర్కొన్న తర్వాత ప్రత్యామ్నాయ మార్గం ఎంచుకోవాల్సి వచ్చింది. ఈ రోజు నుంచి జీవితంలో కొత్త అధ్యాయం మొదలుకాబోతోందని ఇటీవలి శాసనసభా పక్ష సమావేశంలో చెప్పాను. నా ముందు మూడు మార్గాలున్నాయి. ఒకటి.. రాజకీయాల నుంచి పూర్తిగా వైదొలగడం, రెండోది.. సొంతంగా పార్టీ పెట్టడం, చివరగా.. ఎవరైనా తోడుగా నిలిస్తే వారితో కలిసి పనిచేయడం. ఇప్పటినుంచి అసెంబ్లీ ఎన్నికల వరకు నా ముందు ఈ మూడు మార్గాలున్నాయి" అని చంపయీ సోరెన్ పేర్కొన్నారు.

# ఇండియన్ కోస్ట్ గార్డ్ డైరెక్టర్ జనరల్ రాకేశ్ పాల్ కన్నుమూత

**- గుండెపోటుతో హఠాన్మరణం**

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

ఇండియన్ కోస్ట్ గార్డ్ డైరెక్టర్ జనరల్ రాకేశ్ పాల్ కన్నుమూశారు. గుండెపోటుతో హఠాన్మరణం చెందారు. ఓ అధికారిక కార్యక్రమంలో పాల్గొనేందుకు చెన్నై వెళ్లిన ఆయనకు గుండె పోటు వచ్చింది. అప్రమత్తమైన అధికారులు వెంటనే ఆయన్ని రాజీవ్ గాంధీ గవర్నమెంట్ జనరల్ ఆస్పత్రిలో చేర్చారు. చికిత్స పొందుతూ కన్ను మూసినట్లు వైద్యులు వెల్లడించారు. ఆయన పార్థివదేహాన్ని ఢిల్లీకి తరలించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని అధికారులు తెలిపారు. రాకేశ్ పాల్ భౌతిక కాయానికి కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్నాథ్ సింగ్, తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ నివాళులు అర్పించారు.

ఆదివారం చెన్నైలో ఇండియన్ కోస్ట్గార్డ్ డీజీ శ్రీ రాకేశ్ పాల్ అకాల మరణం పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నా. ఆయన సమర్థుడైన, నిబద్ధత కలిగిన అధికారి. ఆయన నాయకత్వంలో సముద్ర భద్రతను పటిష్ఠం చేయడంలో భారత్ ప్రగతిని సాధిస్తోంది. ఆయన కుటుంబ సభ్యులకు నా హృదయపూర్వక సానుభూతి" అని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ట్వీట్ చేశారు. గత ఏడాది జూలై 19న ఇండియన్ కోస్ట్ గార్డ్ 25వ డైరెక్టర్ జనరల్‌గా రాకేశ్ పాల్ బాధ్యతలు స్వీకరించారు.

# రుణమాఫీ పేరుతో రైతులను మోసం చేశారు

మొదటిపేజీ తరువాయి



తెలంగాణ వ్యాప్తంగా రోడ్లపైన ఆందోళనలు చేస్తున్నారని, ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అధికారంలోకి రాగానే డిసెంబర్ 9న ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని నమ్మబలికి, మూడు విడతలుగా మోసం చేస్తూ చివరికి రైతులను ఉసూరుమనిపించారని తెలిపారు. 47 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేస్తామని చెప్పి, కేవలం 22 లక్షల మందికి తూతూమంత్రంగా చేయడం కాంగ్రెస్ సర్కారు అసమర్థతకు కేరాఫ్ అడ్రస్ గా నిలుస్తోందన్నారు. కాంగ్రెస్ సర్కారు తన వైఖరి మార్చుకొని రాష్ట్రంలోని అన్నదాతలందరికీ ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని, అన్నదాతల పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు. రైతులందరికీ రుణమాఫీ చేయకుంటే వారి తరఫున కాంగ్రెస్ పార్టీపైన పోరాడతామని లేఖలో పేర్కొన్నారు.సర్వాయి పాపన్న జయంతి సందర్భంగా మరోవైపు రాజన్న సిరిసిల్లలో శాంతినగర్ బైపాస్ రోడ్డులో సర్వాయి పాపన్న జయంతి సందర్భంగా సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూల మాలవేసి కేటీఆర్ నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజ్యాధికారం కొరకు పాటుపడిన మహానుభావుడు పాపన్న గౌడ్ అని భారత దేశానికి స్వాతంత్రం, తెలంగాణలో ఉన్న నిరంకుశ పాలనకు చమర గీతం పాడింది పాపన్నే అని ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. సర్వాయి పాపన్న ఆశయాలను కొనసాగించాలనే సంకల్పంతో గౌడన్నల సంక్షేమం కోసం ఆనాడు కేసీఆర్ ఎన్నో మంచి పనులు చేశారని తెలిపారు. గౌడన్నల కోసం చెట్లపై పన్నులు తీసేసి వారి కుల వృత్తిని ఆదుకున్నామని తెలిపారు. గౌడ కులస్థులకు వైన్ షాపుల్లో 15 శాతం రిజర్వేషన్ కల్పించామని అన్నారు. గత ప్రభుత్వంలో నీరను ప్రోత్సహించి, ట్యాంక్ బండ్ పై నీరా కేఫ్ పెట్టి నీరా వల్ల ఉపయోగాలను ప్రజలకు చెప్పడం జరిగిందని, దానివల్ల ఉపాధి కూడా కల్గిందని పేర్కొన్నారు.

# ట్రైనీ డాక్టర్ హత్యాచారం కేసు

# సుమోటోగా స్వీకరించిన సుప్రీంకోర్టు

మొదటిపేజీ తరువాయి



లేఖ రాశారు.ఈ నేపథ్యంలోనే సుమోటోగా విచారణకు స్వీకరించాలని సుప్రీంకోర్టు నిర్ణయించింది. సుమోటోగా స్వీకరించడం ద్వారా ఘటనపై అధికారికంగా ఎలాంటి పిటిషన్ దాఖలు కాకుండానే న్యాయస్థానం సొంతంగా చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు వీలవుతుంది. మరోవైపు ఈ ఘటన తర్వాత దేశవ్యాప్తంగా ఉన్న వైద్య సిబ్బంది తమ భద్రతపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆస్పత్రులు, వైద్య కళాశాలల్లో వైద్యులకు భద్రతాపరమైన చర్యలు పెంచాలని కోరుతున్నారు.మరోవైపు ఈ ఘటనపై బాధితురాలి తల్లి కీలక వివరాలు వెల్లడించారు. మీ కూతురు అనారోగ్యంగా ఉందని తనకు మొదటగా కాల్ వచ్చిందని ఆమె చెప్పారు. ఆ తర్వాత కాల్ కట్ అయ్యిందని.. వెంటనే ఫోన్ చేసి ఏమైందని అడిగితే ఆస్పత్రికి రమ్మన్నారని వెల్లడించారు. మళ్లీ ఫోన్ చేస్తే.. మీ కూతురు ఆత్మహత్య చేసుకుందని చెప్పారని వాపోయారు. తన కుమార్తె గురువారం డ్యూటీకి వెళ్లిందని.. శుక్రవారం రాత్రి 10:53 గంటలకు ఫోన్ కాల్ వచ్చిందన్నారు. తాము అక్కడికి చేరుకున్న తర్వాత.. తమ కూతుర్ని చూడటానికి అనుమతించలేదన్నారు. మూడు గంటలకు అనుమతిచ్చారని.. లోపలికి వెళ్లి చూస్తే ప్యాంట్ ఓపెన్‌లో ఉందని.. శరీరంపై ఓ వస్త్రం మాత్రమే ఉందంటూ కన్నీరు పెట్టుకున్నారు. చేయి విరిగిందని.. కళ్ల నుంచి, నోటి నుంచి రక్తం వస్తోందని.. ఎవరో హత్య చేసినట్లుగా అనిపించిందన్నారు. వెంటనే ఇది ఆత్మహత్య కాదు.. హత్య అని వారికి చెప్పానన్నారు. కూతుర్ని డాక్టర్ చేయడానికి చాలా కష్టపడ్డామని.. కానీ ఆమె హత్యకు గురైందని ఆ కన్నతల్లి గుండెలు పగిలేలా రోదిస్తున్నారు. మరోవైపు సీబీఐ.. ఈ కేసులో ప్రధాన నిందితుడికి మానసిక సామర్థ్య పరీక్షలు నిర్వహిస్తోంది. సెంట్రల్ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీకి చెందిన సైకాలజీ నిపుణులు అతని మానసిక పరిస్థితని విశ్లేషిస్తున్నారు. వీరికి తోడుగా సీబీఐకి చెందిన సైకాలజిస్ట్ కూడా ఉన్నట్లు తెలిసింది. మరోవైపు ఈ ఘటనలో ఆర్‌జి కర్ మెడికల్ కాలేజీ మాజీ ప్రిన్సిపల్ సందీప్ ఘోష్‌ను సీబీఐ వరుసగా మూడు రోజుల పాటు విచారించింది.

**సామూహిక లైంగికదాడి నిజమే**

కోల్‌కతాలో ఆర్‌జీ కార్ మెడికల్ కాలేజీ ఆసుపత్రిలో జూనియర్ రెసిడెంట్ డాక్టర్ హత్యాచార ఘటనలో విస్తుగొలిపే వాస్తవాలు వెలుగులోకి వస్తున్నాయి. వైద్యురాలిపై సామూహిక అత్యాచారం జరిగినట్టు డాక్టర్ సుభర్ణ గోస్వామి సంచలన వ్యాఖ్యలు చేశారు. మీడియాతో మాట్లాడిన డాక్టర్ సుభర్ణ గోస్వామి.. బాధితురాలి శరీరంలో 150 మిల్లీగ్రాముల వీర్యం ఉందన్నారు. ఒక్కరే లైంగిక దాడి చేస్తే అంత ద్రవ పదార్థం ఆమె శరీరంలో ఉండదని పేర్కొన్నారు. ఆమెపై సామూహిక అత్యాచారం జరిగిందని స్పష్టమవుతుందన్న డాక్టర్ సుభర్ణ.. ఈ హత్యాచార ఘటనలో పలువురు ప్రమేయం ఉందని అభిప్రాయపడ్డారు. ఇదే విషయాన్ని బాధితురాలి కుటుంబసభ్యులు కూడా స్పష్టం చేశారని గుర్తు చేశారు. ఆమె ఒంటిపై బలమైన గాయాలు సైతం ఉన్నాయని, ఒక్క వ్యక్తి మాత్రమే అయితే అంతలా గాయం చేసే అవకాశాలు లేవని స్పష్టం చేశారు. మరోవైపు, మృతురాలి కుటుంబసభ్యులు సైతం తమ కుమార్తెపై సామూహిక అత్యాచారం జరిగిందని, శరీరంలో 150 మిల్లీగ్రాముల వీర్యం ఉందని కలకత్తా హైకోర్టుకు వివరించారు. ఈ కేసును సీబీఐకి బదిలీ చేయాలని వారు కోరారు. పోస్టుమార్టం రిపోర్టులో గొంతు నులిమి హత్య చేసినట్లు నిర్ద్వంద్వంగా పేర్కొన్నారని, లైంగిక వేధింపులకు పాల్పడినట్లు స్పష్టమైన సంకేతాలు ఉన్నాయని తమ పిటిషన్‌లో వాపోయారు.

'పోస్ట్‌మార్టం నివేదికలో భయందోళనకు గురిచేసే వాస్తవాలు వెల్లడయ్యాయి... మా కుమార్తె శరీరంపై అనేక గాయాల గుర్తులు ఉన్నాయి.. ఇది క్రూరమైన, హింసాత్మక దాడిని సూచిస్తుంది.. తలను బలంగా గోడకు లేదా నేలకు తాకించినట్లు సంకేతాలు ఉన్నాయి.. చెవులు, పెదవులపై గాయాలు.. మెడపై పంటితో కొరికిన గుర్తులు ఉన్నాయి' అని పేర్కొన్నారు. తమ కుమార్తె సామూహిక అత్యాచారం మరియు హత్యకు గురైనట్లు సాక్ష్యాధారాలు స్పష్టంగా సూచిస్తున్నప్పటికీ, ఇతర నేరస్థులను అరెస్టు చేయడానికి ఎటువంటి చర్యలు తీసుకోలేదని, ఇది ఒక వ్యక్తి మాత్రమే చేయగలిగే నేరం కాదని బాధిత కుటుంబం వాపోయింది. ఇదే సమయంలో పోస్ట్‌మార్టం నివేదిక కూడా సామూహిక అత్యాచారం జరిగినట్టు పలు ఆధారాలు బయటపెట్టింది. దీంతో ఈ నేరంలో ఒకరి కంటే ఎక్కువ మంది ఉన్నారనే అనుమానం బలపడుతోంది.



# పాపన్న గౌడ్ విగ్రహం

విశాలభారతి,స్టేట్ బ్యూరో:

హైదరాబాద్ లో పాపన్న గౌడ్ విగ్రహం ఏర్పాటు చేస్తామని.. ప్లేస్ చూసి ప్లాన్ రెడీ చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మంత్రి పొన్నం ప్రభాకర్ కు సూచించారు. కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలంలోని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సొంత గ్రామం సర్వాయిపేట గ్రామ అభివృద్ధికి రాష్ట్ర టూరిజం శాఖ నుంచి మొదటి దశ లో 4.70 కోట్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో నాలెడ్జ్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రవీంద్ర భారతిలో సర్దార్ సర్వాయి పాపన్న 374వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీ అనిల్ యాదవ్, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, మహిళ కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద, బీసీ కమిషన్ చైర్మన్ వకులాభరణం, పలువురు కార్పొరేషన్ చైర్మన్ లు అటెండ్ అయ్యారు.

ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ 'రాష్ట్రంలో ఇంటిగ్రేటెడ్ గురుకుల రెసిడెన్షియల్ క్యాంపస్ లు ఏర్పాటు చేస్తున్నం. ప్రభుత్వం తరపున అధికారికంగా సర్వాయి పాపన్న జయంతి కార్యక్రమం చేసుకుంటున్నం. బడుగు, బలహీనవర్గాలపై మా ప్రభుత్వా నికి ఉన్న చిత్తశుద్ధి తెలుపుతుంది. బలహీనవర్గాలు అంటే ఏం సాధించలేమని అనుకుంటారు. బడుగు వర్గాలకు పాపన్న గౌడ్ ఆదర్శం. ప్రభుత్వం తరపున సర్వాయి పేట గ్రామం పక్కన ఉన్న ఖిలాశ్ పూర్ ను కూడా టూరిజం స్పాట్ గా అభివృద్ధి చేస్తం. మంత్రి పొన్నమ్ టూరిజం శాఖతో మాట్లాడి 4 కోట్ల 70 లక్ష లకు ఈరోజు జీవో ఇస్తున్నం. ఈ ప్రాంతాలకు ఇతర ప్రాంతాల నుంచి కూడా టూరిస్ట్ లు రావాలి. పాపన్న జీవితంపై బుక్ తయారు చేశారు. వీటిని ప్రింట్ చేయ డానికి బీసీ వెల్ఫేర్ శాఖ నిధులు ఇస్తుంది. తాను అను కున్న లక్ష్యాన్ని సాధించిన వ్యక్తి సర్దార్ పాపన్న. వారి జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి' అని సూచించారు.

**పాపన్న నేటి తరానికి ఆదర్శం**

**- మంత్రి పొన్నం**

గాంధీ భవన్ లో పీసీసీ కల్లు గీతా కార్మిక విభాగం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374వ జయంతి వేడుకలు గ్రాండ్గా జరుపుకున్నారు. రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పాపన్న గౌడ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ 'ఆనాడు రాజ్యాధికారం కోసం వారి పోరాటాన్ని బడుగులను ఐక్యం చేసుకొని ప్రత్యేక సైన్యాన్ని ఏర్పాటు చేసుకొని గోల్కొండ కోట జయించిన సర్దార్ సర్వాయి పాపన్న నేటి తరానికి ఆదర్శం. అందరూ ఆయన జీవిత చరిత్ర తెలుసుకోవాలి. ఈరోజు ప్రజాస్వా మ్య పద్ధతిలో పెన్ను ద్వారా పోరాటం, ఓటు ద్వారా ప్రజాస్వామ్య పద్ధతిలో ముందుకు సాగాలి' అని పిలుపునిచ్చారు.

రవీంద్ర భారతిలో సర్వాయి పాపన్న జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పాల్గొని మాట్లాడారు. భవిష్యత్ తరాలకు సర్వాయి పాపన్న స్ఫూర్తి గాథలు తెలియాలన్నారు. ఆయన స్వగ్రామాన్ని పర్యాటక ప్రదేశంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. పాపన్న గౌడ్ పర్యాటక కేంద్రానికి రూ.4.70 కోట్లు కేటాయించినట్లు వివరించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.." కులగణన చేపట్టిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తాం. కులగణనపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది. 2 లక్షల మంది గీత కార్మికులకు సేఫ్టీ కిట్లు అందిస్తాం. సర్వాయి పాపన్న జీవితం మనందరికీ ఆదర్శం. చరిత్రలో నిలిచిపోయేలా సర్వాయిపేట కోటను అభివృద్ధి చేస్తాం. కుల వృత్తుల శిక్షణకు స్కిల్ వర్సిటీలో స్థానం ఉంటుంది" అని పేర్కొన్నారు.

# శాంతిభద్రతలపై అలర్ట్ గా ఉండండి

మొదటిపేజీ తరువాయి

అధికారులు అభిప్రాయపడుతున్నారు. అందుకే ఈ సమస్యని తీర్చేందుకే రిపోర్ట్‌లు పంపించాలని కేంద్రం ఆదేశించింది. ఆగస్టు 9వ తేదీన కోల్‌కత్తాలో ఆర్‌జీ కార్ హాస్పిటల్‌లో ట్రైనీ డాక్టర్ అర్ధనగ్నంగా సెమినార్ హాల్‌లో శవమై కనిపించింది. అప్పటి నుంచి దేశవ్యాప్తంగా అలజడి మొదలైంది. ఆమెపై అత్యాచారం జరిగిందని పోస్ట్‌మార్టం రిపోర్ట్ తేల్చి చెప్పింది. ఆ అత్యాచారం జరిగిన తీరు కూడా అందరిలోనూ ఆగ్రహం పెంచింది. వైద్యులు తమకు భద్రత కల్పించాలంటూ పెద్ద ఎత్తున డిమాండ్‌లు వినిపిస్తున్నారు. ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కూడా ఈ ఘటనను నిరసిస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. అయితే...శాంతి భద్రతలు కాపాడాల్సిన బాధ్యత ఉన్న ముఖ్యమంత్రే ఇలా ర్యాలీ చేయడమేంటని అంతా మండి పడుతున్నారు. తమ ప్రభుత్వానికి వ్యతిరేకంగా తామే ర్యాలీ చేసుంటారా అంటూ కొందరు నెటిజన్లు మండి పడుతున్నారు. ఇప్పటికే సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున పోస్ట్‌లు వెల్లువెత్తుతున్నాయి. "మీరే సీఎం అన్న సంగతి మర్చిపోయారా" అంటూ కొందరు సెటైర్లు వేస్తున్నారు. అయితే...సీబీఐ విచారణ పారదర్శకంగా జరగాలన్న డిమాండ్‌తోనే దీదీ ర్యాలీ చేశారని ఆ పార్టీ సీనియర్ నేతలు క్లారిటీ ఇచ్చారు.

# బీఆర్ఎస్ పేరు ఎత్తితేనే జనం రాళ్లతో కొడుతున్నారు

- అటువంటి పార్టీని మేమెందుకు విలీనం చేసుకుంటాం
- అవినీతి, కుటుంబపార్టీలకు బీజేపీ దూరం
- రైతుల కోసం బీజేపీ కొట్లాడుతోంది
- కేసీఆర్ ప్రస్థానం కాంగ్రెస్ లో మొదలైంది
- అందుకే ఇప్పుడు ఆ పార్టీలోకే వెళ్తారేమో..
- కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్



విశాలభారతి,స్టేట్ బ్యూరో:

తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేరెత్తితేనే ప్రజలు రాళ్లతో కొట్టే పరిస్థితి ఉందన్నారు కేంద్ర మంత్రి బండి సంజయ్. బీఆర్ఎస్ అవుట్ డేటెడ్ పార్టీ అని, కేసీఆర్ పార్టీని బీజేపీలో విలీనం చేసినా తమకు ఏ ప్రయోజనం ఉండదన్నారు. హైదరాబాద్ కోఠిలో మీడియాతో కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆదివారం మీడియాతో మాట్లాడారు. అవినీతి, కుటుంబ పార్టీలకు బీజేపీ ఎప్పుడూ దూరంగా ఉంటుందన్నారు. కేసీఆర్, కేటీఆర్ సహా బీఆర్ఎస్ నేతల్ని ప్రజలు ఛీదరించుకుంటున్నారంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. రుణాలు మాఫీ కాని రైతులకు బ్యాంక్‌ల నుంచి ఎన్‌వోసీలు ఇప్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. రైతుల కోసం బీజేపీ కొట్లాడుతుంటే, కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి ప్రజల్ని పక్కదారి పట్టిస్తున్నారంటూ మండిపడ్డారు.

**బీజేపీకి అంత ఖర్మ పట్టలేదు**

బీజేపీలో బీఆర్ఎస్ విలీనం వార్తల్ని బండి సంజయ్ ఖండించారు. 'బీఆర్ఎస్ పార్టీ విలీనం కావడం ఖాయమని, కానీ కాంగ్రెస్ లో కలిసి పోతుంది. అందువల్లే కొందరు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. కేసీఆర్ ప్రస్థానం కాంగ్రెస్ లో మొదలైంది, ఇప్పుడు మళ్లీ హస్తం పార్టీ గూటికే చేరుతున్నారు. అవినీతి పార్టీ బీఆర్ఎస్ తో పొత్తులు, విలీనం చేసుకోవాల్సిన ఖర్మ బీజేపీకి పట్టలేదు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల అవసరం కాంగ్రెస్ కే ఉంది. 6 గ్యారంటీల అమలుపై ఫోకస్ చేయకుండా కాంగ్రెస్ కాలయాపన చేస్తోంది. బీజేపీలో బీఆర్ఎస్ విలీనం అంటూ కాంగ్రెస్ నేతలు దుష్ప్రచారం చేస్తున్నారు.

**రైతు రుణమాఫీ అమలుకాలేదని మండిపాటు**

ఎన్నికల హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు నెరవేర్చడం లేదు. రుణమాఫీ కావడంల లేదని, అప్పుల భారంతో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా కాంగ్రెస్ నేతలకు చీమ కుట్టినట్లు కూడా లేదు. 64 లక్షల మంది రైతులు లోన్ తీసుకుంటే 22 లక్షల మందికే రుణమాఫీ చేస్తారా? సీఎం రేవంత్ రెడ్డి సహా కాంగ్రెస్ నేతల దిష్టిబొమ్మల్ని రైతులు, ప్రజలు దహనం చేస్తున్నా పట్టించుకోవడం లేదు. రైతుల రుణమాఫీ, రైతు భరోసా అమలు చేయడంలో కాంగ్రెస్ పూర్తిగా విఫలమైంది. తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు మాత్రమే పార్టీల విలీనం అని డ్రామాలు ఆడుతున్నారు. రైతు రుణమాఫీపై కాంగ్రెస్ పార్టీ మాట తప్పింది. ఎన్నికల సమయంలో 40 వేల కోట్లు మాఫీ చేస్తామని ప్రకటించారు. బడ్జెట్ లో రూ.26 వేలు కోట్లు కేటాయించి, ఇప్పుడు రూ.17 వేల కోట్లు మాత్రమే మాఫీ చేస్తారా?' అని బండి సంజయ్ ప్రశ్నల వర్షం కురిపించారు.




# సీఎల్పీ అత్యవసర సమావేశం

**- సింఘ్వీని ఎన్నుకున్నందుకు ధన్యవాదాల తీర్మానాలు**

**విశాలభారతి, హైదరాబాద్:**

తెలంగాణ నుంచి కాంగ్రెస్ రాజ్యసభ అభ్యర్థిగా అభిషేక్ మను సింఘ్వీని ఆమోదించినందుకు అధిష్ఠానానికి ధన్యవాదాలు తెలుపుతూ సీఎల్పీ తీర్మానం చేసింది. గచ్చిబౌలిలోని షెర్టాన్ హోటల్‌లో ఆదివారం సాయంత్రం సీఎల్పీ సమావేశం జరిగింది. సీఎం రేవంత్‌రెడ్డితో పాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు, అభిషేక్ మను సింఘ్వీ ఎమ్మెల్యేలు, సీనియర్‌నేతలు హాజరయ్యారు. ఇటీవల కాంగ్రెస్‌లో చేరిన పోచారం శ్రీనివాసరెడ్డి, కాలే యాదయ్య తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు. సోమవారం ఉదయం 11 గంటలకు రాజ్యసభ అభ్యర్థిగా అభిషేక్ మను సింఘ్వీ నామినేషన్ దాఖలు చేయనున్నారు.



# ఘనంగా ఝాన్సీరాజేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

## నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో సెలబ్రేషన్స్

## జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథిగా హనుమాండ్ల తిరుపతి రెడ్డి

## ప్రత్యేక అతిథిగా ఎమ్మెల్యే తండ్రి మామిడాల తిరుపతి రెడ్డి

**పాలకుర్తి, విశాల భారతి:**

కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి జన్మదిన వేడుకలను నియోజకవర్గవ్యాప్తంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. నియోజవర్గంలోని తొర్రూరు, పాలకుర్తి, పెద్ద వంగర, కొడకండ్ల, రాయపర్తి, దేవరుప్పుల మండల కేంద్రాల్లో ఝాన్సీరెడ్డి పుట్టిన రోజు సందర్భంగా అన్నదానం, రక్తదానంతో ఆసుపత్రుల్లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.

**పాలకుర్తిలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో అన్నదానం..**

కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో ఘనంగా జరిగాయి. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ జన్మ దిన వేడుకలకు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు హనుమాండ్ల హనుమాండ్ల తిరుపతి రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ పాల్గొని కేక్ కట్ చేసి ఝాన్సీ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మండల కేంద్రంలో గల ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పేద ప్రజల సంక్షేమం కోసం ఝాన్సీ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. విద్య, వైద్య రంగాలకు ప్రాధాన్యతనిస్తూ పేద విద్యార్థులను ఆదుకునేందుకు వారికి అండగా నిలుస్తున్నారని తెలిపారు. ప్రజల మధ్య ఉంటూ ప్రజా సంక్షేమం కోసం పాటు పడుతూ ఇలాంటి పుట్టిన రోజు వేడుకులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్, సేవాదళ్ రాష్ట్ర నాయకుడు గుగ్గిళ్ళ ఆదినారాయణ, తొర్రూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు ప్రసాద్ రెడ్డి, జయపాల్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు సాయి కృష్ణ, నలమాస రమేష్ గౌడ్, బొమ్మగాని భాస్కర్ గౌడ్, మాజీ ఎంపీపీలు గడ్డం యాకసోమయ్య, కారుపోతుల శ్రీనివాస్ గౌడ్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు గోనె మహేందర్ రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు జలగం కుమార్, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల మండల అధ్యక్షులు లావుడియా భాస్కర్ నాయక్, బైకాని ఐలేష్ యాదవ్, గాదెపాక భాస్కర్, మాదాసు హరీష్, బండిపెల్లి మణెమ్మ, నాయకులు చిలువేరు కృష్ణమూర్తి, అనుముల మధుకర్ రెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండీ సలీంతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**తొర్రూరులో బైక్ ర్యాలీ..**

హనుమాండ్ల ఝాన్సీరెడ్డి జన్మదినం సందర్భంగా తొర్రూరు పట్టణంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ తీశారు. అనంతరం పట్టణంలోని పాల కేంద్రం వద్ద పెద్ద ఎత్తున కేక్ కట్ చేసి ఝాన్సీరెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు హనుమాండ్ల తిరుపతి రెడ్డి, కాకిరాల హరిప్రసాద్ తో పాటు పార్టీ మండల అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి, నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, అభిమానులు, యూత్ నాయకులు, తదితరులు నిర్వహించారు.




**రాయపర్తిలో అన్నదానం, రక్తదానం..**

ఝాన్సీరెడ్డి జన్మదిన వేడకలను రాయపర్తి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా తొలుత మండల పార్టీ కార్యాలయం నుంచి ఝాన్సమ్మ జెండాలను చేతపట్టుకొని "జై ఝాన్సమ్మ" నినాదాలతో, బాణాసంచా కాల్చి, డీజే మోతలతో వరంగల్ ఖమ్మం ప్రధాన రహదారి గుండా ర్యాలీగా బయలుదేరి ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణానికి చేరుకొని భారీ స్థాయిలో ఉన్న కేక్ కట్ చేసి, ఒకరికి ఒకరు స్వీట్లు తినిపించుకుని జన్మదినోత్సవ సంబరాలను ఘనంగా నిర్వహించారు. అనంతరం మహా అన్నదానం, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో రక్తదానం శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ సమన్వయకర్త హనుమాండ్ల తిరుపతి రెడ్డి, ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి తండ్రి మామిడాల తిరుపతిరెడ్డి, పీసీసీ మాజీ సభ్యుడు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, గంజి విజయ్ పాల్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, తొర్రూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హామ్యా నాయక్, మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, టౌన్ అధ్యక్షుడు మచ్చ రమేష్, ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకుడు దొంతి విజేందర్ రెడ్డి, మద్దెల రాజేష్, రాయపర్తి మండల ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, మహిళా కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు, సోషల్ మీడియా కోఆర్డినేటర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


















## మరిపెడలో సజావుగా సాగుతున్న టిఆర్పిఎస్ ఎన్నికలు

- భారీగా ఓటింగులో పాల్గొన్న పద్మశాలీలు



**మరిపెడ, విశాలభారతి:** మండల కేంద్రంలోని స్థానిక రామాలయంలో బుధవారం తెలంగాణ రాష్ట పద్మశాలి సంఘం అధ్యక్ష ఎన్నికలు.ఓటు హక్కు వినియోగించుకునేందుకు వరసలో నిలబడిన పద్మశాలి కుల సభ్యులు.ఆదివారం ఉదయం 7 గంటలకు మొదలైన బ్యాలెట్ ఓటింగ్ కొరకు క్యూ లైన్ లో నిలబడి శాంతి యుతంగా ఓటు హక్కును వినియోగించుకుంటూన్న పద్మశాలి కుల సభ్యులు.ఈ సందర్భంగా మరిపెడ మండల కుల పెద్దలు,కుల సభ్యులు మాట్లాడుతూ మునుపెన్నడూ జరగని విధంగా బ్యాలెట్ పేపర్ తో ప్రజాసామ్య భద్దంగా జరుగుతున్న ఈ ఎన్నికలు ఎలాంటి అపోహాలు లేకుండా ఇష్టమైన నాయకునికి వారు ఓటు వేసుకునే విధంగా మొదటిసారి పద్మశాలి కుల సంఘాలు మొదలు పెట్టినాయని ఈ విధానంలో సమర్ధులైన నాయకులను ఎన్నుకునే అవకాశం ప్రతి ఒక్కరికీ దక్కిందన్నారు.ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల ప్రక్రియ విషయంలో పద్మశాలిలు అందరు సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారని అన్నారు.అలాగే ఎన్నికల్లో విజయం పొందిన సంఘ నాయకులు రాష్ట్రం లోని ప్రతి మారుమూల గ్రామంలో నివసిస్తున్న కుల సభ్యుల సమస్యలను పరిష్కరించే దిశగా ముందడుగు వేయాలని కోరారు.



## ఘనంగా ముత్యాలమ్మ బోనాల పండుగ

**వాజేడు, విశాలభారతి:** మండల కేంద్రంలోని పేరూరు గ్రామంలో ఘనంగా ముత్యాల అమ్మ వారి బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. పేరూరు గ్రామంలో గ్రామ ప్రజలు ప్రతి సంవత్సరం శ్రావణ మాసంలో ముత్యాల అమ్మవారికి బోనంతో కోడి పుంజులు, మేకపోతులతో గత కొన్ని సంవత్సరాల నుండి గ్రామస్తులు మొక్కులు చెల్లించుకోవడం అనవాయితీగా వస్తున్న పండగ ప్రతి సంవత్సరం లాగానే ముత్యాలమ్మకు కోడిపుంజులు కొబ్బరికాయలు బోనాలతో పేరూరు గ్రామస్తులు తమ యొక్క పంటలు, ఆరోగ్యం చల్లంగా చూడాలని అమ్మవారిని వేడుకుంటు మొక్కులు చెల్లించారు.




## ప్రభుత్వ విద్య కన్నతల్లి లాంటిది

- ఎందరో మహానోత్తులు ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకున్నారు
- ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులను చెర్పించాలి

**మరిపెడ, విశాలభారతి:** జిల్లా డోర్నకల్ నియోజకవర్గం మరిపెడ మండలంలో ఎలమంచి తండా గ్రామపంచాయతీ అంగన్వాడి సెంటర్లు 1,2 లలో గ్రామపంచాయతీ నందు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలలో నిరంతర సమగ్ర మూల్యాంకన విధానం ద్వారా ప్రగతి ని అంచనా వేస్తూ వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ, ప్రైవేటు పాఠశాలల్లో లేని విధంగా ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, విజ్ఞాన, విహారయాత్రలు, ప్రజ్ఞాపాటవ పోటీలకు ఒత్తిడి లేని శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, మీ పిల్లలను మా పాఠశాలలో చేర్పించి, మీ పిల్లల విద్యా అభివృద్ధికి, ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకు తోడ్పడగలరని, ప్రభుత్వ పాఠశాల లో విద్యా గొప్పతనం మరియు విద్యార్థుల కు ఉచిత పుస్తకాలు, నోట్ బుక్స్, విద్యార్థుల కు డిజి తరగతుల ద్వారా విద్యాబోధన జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఎలమంచి తండ 1,2 అంగన్వాడి టీచర్లు భద్రమ్మ, సరిత, అంగన్వాడి హెల్పర్లు శారద ,నాగమణి తదితరులు పాల్గొన్నారు.



## బహుజన వర్గాల పోరాట యోధుడు సర్వాయి పాపన్న గౌడ్

**చౌటుప్పల్, విశాలభారతి:** పట్టణ కేంద్రంలోని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374 వ జయంతి సందర్భంగా బేడ బుడగ జంగాల మునుగోడు నియోజకవర్గ అధ్యక్షుడు పస్తం గంగా రాములు ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొలి తెలుగు బహుజన చక్రవర్తి ఢిల్లీ సుల్తాన్ లను తరిమి కొట్టిన ధైర్యశాలి మొగలాయీ పరిపాలన కు వ్యతిరేకంగా పోరాడిన దక్షిణ భారత సింహం అని గోల్కొండ కోటపై బహుజన జెండా ఎగురవేసి మొదటి బహుజన వీరుడు అని సర్దార్ సర్వాయి పాపన్న స్ఫూర్తిగా తీసుకొని బలహీనవర్గాలు ఏకమై రాజ్యాధికారం కోసం కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఉడుగు శ్రీనివాస్, గౌడ్ గౌడ సంఘం నాయకులు మునుకుంట్ల సత్యనారాయణ గౌడ్, ముదిరాజ్ సంఘం నాయకులు బొబ్బిళ్ళ రాజేందర్ ముదిరాజు గారు గౌడ యువజన నాయకులు ఉష్కాగుల నాగరాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులుగా కొండగడుపుల ప్రశాంత్




**తుంగతుర్తి, విశాలాభారతి:** అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు గా మరో సారి సత్తా చాటిన కొండగడుపుల ప్రశాంత్.గత కొన్ని సంవత్సరాలుగా తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో అనేక సేవాలాందిస్తున్న అంబేద్కర్ యువజనసంఘం ఎన్నికలలో మరో సారి కొండగడుపుల ప్రశాంత్ తన ప్రత్యర్థి పోలేపాక రాజేష్ పై యాభై నాలుగు పోల్ అవగా ఇరవై ఏడు ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ఉపాధ్యక్షులు మల్లెపాక సైదులు,ప్రధాన కార్యదర్శి బంగారి మనోజ్, కోశాధికారి ఇమ్మడి శ్రీకాంత్, గేమ్స్ సెక్రెటరీ బొంకూరి మనోజ్, కల్చరల్ సెక్రటరీ మరికంటి అశోక్,కత్తుల నరేందర్, మల్లెపాక రాంబాబు నియమితులు అయ్యారు. కొండగడుపుల ప్రశాంత్ మాట్లాడుతూ నాకు సహకరించిన సభ్యులందరికీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# బహుజన రాజ్య స్థాపనకు పాపన్న గౌడ్ ప్రాణాలు అర్పించారు



**చౌటుప్పల్, విశాలభారతి:** మండలంలోని ఎల్లగిరి గ్రామంలో శ్రీ కంఠమహేశ్వర గౌడ్ సంఘం ఆధ్వర్యంలో శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374 వ జయంతిని గ్రామస్తులతో కలిసి సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలతో సత్కరించి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం అధ్యక్షుడు మారగోని అశోక్ గౌడ్ మాట్లాడుతూ బహుజనుల రాజ్య స్థాపన కోసం తన ప్రాణాలను అర్పించాడని పాపన్న చరిత్రను మన చరిత్రకాలను విస్మరించారని బ్రిటీష్ చరిత్రకారులు లెక్కించారని ఆయన తెలిపారు. కార్యదర్శి మారగోని అంజయ్య గౌడ్ మాట్లాడుతూ మొగల్ చక్రవర్తులను ఎదిరించి గోల్కొండ కోటపై బహుజనుల జెండా ఎగరవేసిన వీరుడుఅని, భూస్వాములు కుట్రలను తరిమిన ధీరుడు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కంఠమహేశ్వర గౌడ సంఘం సభ్యులు జంగే గౌడ్, దేవేందర్ గౌడ్, పెద్ద అంజయ్య గౌడ్, చిన్న అంజయ్య గౌడ్, శంకరయ్య గౌడ్, శ్రీను గౌడ్, వెంకటేష్ గౌడ్, మల్లేష్ గౌడ్, దయాకర్, పాలెం వెంకటేష్,కొమ్మ గోని శ్రీను,పల్చమని అంజయ్య గౌడ్,నాగరాజు గౌడ్ పాల్గొన్నారు.



## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

**పినపాక, విశాలభారతి:** మండలంలో గోపాల్ రావు పేట సెంటర్లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌడ్ సంఘం నాయకులు పాల్గొని మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల బహుజన విప్లవ వీరుడు గోల్కొండ కోటపై మొట్టమొదటిసారిగా జెండా ఎగురవేసి బహుజన రాజ్యాన్ని నిర్మించిన వ్యక్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని ,12 మందితో గెరిల్లా సైన్యాన్ని ఏర్పాటు చేసి 12,000 మంది సైన్యంగా మలిచిన ధీరుడు అని, తెలంగాణ తొలి రాజు బహుజన రాజ్యాధికార పోరాట యోధుడు,దొరల అరాచకాలను మొగలాయి దౌర్జన్యాలను ఎదిరించి తెలంగాణ ప్రాంతాన్ని కాపాడిన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్, అని అలాంటి వ్యక్తి జయంతి ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉంది అన్నారు. అదేవిధంగా అన్ని జిల్లా కేంద్రాల్లోనూ, మండల కేంద్రంలోనూ ,ప్రతి గ్రామంలోనూ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలన్నారు. అంతేకాకుండా ఆయన విగ్రహాలను అన్ని గ్రామాలలో ఏర్పాటుచేసి చీరస్మరణీయగా గౌరవించుకోవలసిన అవసరం గీత కార్మికులకు ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో పినపాక మండలం గోపాలరావుపేట గౌడ సంఘం నాయకులు, కొంపెల్లి మల్లేష్,డొంకిని సాంబశివరావు, రేసు రాములు, కొంపెల్లి వెంకన్న, కొంపెల్లి పెద్ద నాగేశ్వరరావు కొంపెల్లి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులుగా ప్రశాంత్ ఎన్నిక



**తుంగతుర్తి, విశాలాభారతి:** అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు గా మరో సారి సత్తా చాటిన కొండగడుపుల ప్రశాంత్. గత కొన్ని సంవత్సరాలు గా తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో అనేక సేవాలాందిస్తున్న అంబేద్కర్ యువజనసంఘం ఎన్నికల లో మరో సారి కొండగడుపుల ప్రశాంత్ తన ప్రత్యర్థి పోలేపాక రాజేష్ పై యాభై నాలుగు పోల్ అవగా ఇరవై ఏడు ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ఉపాధ్యక్షులు మల్లెపాక సైదులు,ప్రధాన కార్యదర్శి బంగారి మనోజ్, కోశాధికారి ఇమ్మడి శ్రీకాంత్, గేమ్స్ సెక్రెటరీ బొంకూరి మనోజ్, కల్చరల్ సెక్రటరీ మరికంటి అశోక్, కత్తుల నరేందర్, మల్లెపాక రాంబాబు నియమితులు అయ్యారు. కొండగడుపుల ప్రశాంత్ మాట్లాడుతూ నాకు సహకరించిన సభ్యులందరికీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.



## పిలుట్లలో ఘనంగా బోనాల వేడుకలు

- పాల్గొన్న నీలం మధు ముదిరాజ్

**పటాన్ చెరు,విశాలభారతి:** నర్సాపూర్ నియోజకవర్గం శివంపేట మండలం పిలుట్ల గ్రామంలో ఆదివారం బోనాల వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆవుల రాజీ రెడ్డి, మాజీ ఎంఎల్ఏ మదన్ రెడ్డి, డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నాయకురాలు సుహాసిని రెడ్డితో కాంగ్రెస్ నాయకులు నీలం మధు ముదిరాజ్ పాల్గొని పోచమ్మ అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బోనాల ఉత్సవ నిర్వాహకులు నీలం మధుకు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ వెంకటరాం రెడ్డి, శ్రీనివాస్ గుప్తా, శేష సాయి రెడ్డి, మల్లేష్, ఆంజనేయులు, కృష్ణ, గంగాధర్, రాఘవరెడ్డి, మహేష్, సత్యం, నవీన్ గుప్తా, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## శిల్పారామంలో ఆకట్టుకున్న భరతనాట్య ప్రదర్శన

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** మాదాపూర్ లోని శిల్పారామం లో వారాంతపు సంస్కృతి కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.అందులో భాగంగా ఆదివారం ఆర్ కే 'ఎస్ కళానిలయం నాట్య గురువర్యులు సుందరి రవి చంద్ర శిష్య బృందంచే "గురు వందన" భరతనాట్య ప్రదర్శన శ్రోతలను ఎంతగానో అలరించాయి. పుష్పాంజలి, శ్లోకాలు,మల్లరి,నర్తన గణపతిమ్, నారాయణతే, గరుడ గమన,ఇదిగో భద్రాద్రి, ఒకపరి కొకపరి,ఆత్మ రామ, నగుమోము, మాధవ కేశవా,లక్ష్మి అష్టకం, తక్కువేమి మనకు మొదలైన అంశాలను తన్వి,అధ్యశ్రీ,సహస్ర, ప్రవళిక,వరుని,కావ్య, వైష్ణవి, హరిప్రియ,కీర్తి,అనామిక,నిత్య, ఆశ్రిత,కామాక్షి,రియా,క్యాథెరిన్, ఆరాధ్య,మొదలైనవారు ప్రదర్శించిన నృత్య ప్రదర్శన వీక్షకులను మెప్పించారు.



## పరంపర స్వీట్ శాప్ ప్రారంభం

- ముఖ్య అతిథిగా మెదక్ ఎంపీ రఘునందన్ రావు
- ఎమ్మెల్యే ఆరేకాపూడి గాంధీ

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** చందానగర్ డివిజన్ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన సుప్రజ పరంపర స్వీట్ షాప్ ను మెదక్ ఎంపీ రఘునందన్ రావు కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్,మాజీ కార్పొరేటర్ సాయి బాబాతో కలసి శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అశోక్ గౌడ్,సుప్రజ పరంపర స్వీట్ షాప్ అధినేత ప్రవీణ్, హోప్ హోప్ ఫౌండేషన్ ఛైర్మన్ కొండా విజయ్, దండే విఠల్ , ఉరిటీ వెంకట్ రావు, కరుణాకర్ గౌడ్, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, బాలింగ్ గౌతమ్ గౌడ్ ,జేరిపేటి రాజు, జేరిపేటి రామరాజు ,మధుకర్, తదితరులు పాల్గొన్నారు.



## బహుజనులకు ఆదర్శం సర్వాయి పాపన్న

- ఘనంగా సర్వాయి పాపన్న జయంతి వేడుకలు
- ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** బడుగు బలహీన వర్గాల కు ఆదర్శప్రాయుడు,బహుజన చక్రవర్తి, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు.సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374వ జయంతి సందర్భంగా మియాపూర్ డివిజన్ పరిధిలోని ఆల్విన్ ఎక్స్ రోడ్డులోని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొని పూలమాల వేసి ఘన నివాళుల ర్పించారు ఎమ్మెల్యే ఆరేకాపూడిగాంధీ.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న జీవితం అసమానం, మొట్టమొదటి బహుజన వీరుడు,బహుజన చక్రవర్తి,బహుజన నాయకుడు అయినా సర్దార్ సర్వాయి పాపన్న ఆయన జీవితం ఎంతో మందికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు. శతాబ్దాల కిందటే రాచరిక నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పేద ప్రజలను సంఘటితం చేసి రాజకీయ,సామాజిక సమానత్వమే మూల సూత్రంగా గోల్కొండను ఏలిన వీరుడు సర్వాయి పాపన్న అని పేర్కొన్నారు.సమాన్యులనే సైనికులుగా మార్చి భువనగిరి కోటనే కాదు ఏకంగా గోల్కొండ కోటనే కొల్లగొట్టిన సర్వాయి పాపన్న జీవితం అందరికి ఆదర్శమన్నారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షుడు దొంతి లక్ష్మీ నారాయణ గౌడ్,గౌరవ సలహాదారులు వి.జగదీశ్వర్ గౌడ్,దొడ్ల వెంకటేష్ గౌడ్ ,ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాస్ గౌడ్ కోశాధికారి పుట్ట వినయ్ కుమార్ గౌడ్,స్టీరింగ్ కమిటీ సభ్యులు మోహన్ గౌడ్, అశోక్ గౌడ్ యూత్ కమిటీ అధ్యక్షుడు బాలింగ్ గౌతమ్ గౌడ్, నాయకులు కరుణాకర్ గౌడ్, ఓం ప్రకాష్ గౌడ్,నాగేశ్వర్ గౌడ్, వెంకటేష్ గౌడ్,అనిల్ కుమార్ గౌడ్,మురళి,ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ ,ఏకాంత్ గౌడ్, చింత కింది రవీందర్,నందు,పవన్, తదితరులు పాల్గొన్నారు.



## ప్రొఫెసర్ కోదండరామ్ ని కలిసిన వేణురాజ్

**విశాలభారతి,హైదరాబాద్:** తెలంగాణ శాసనమండలి సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసిన తెలంగాణ ఉద్యమ రథసారథి ప్రొ కోదండరాంని విద్యార్థి ఉద్యమ నేత వేణురాజ్ హైదరాబాద్ లోని నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ నిరంకుశ పాలనకి వ్యతిరేకంగా పోరాడిన వ్యక్తి కోదండరాం అని అన్నారు. పోరాడి తెచ్చుకున్న ప్రజా ప్రభుత్వ పాలనలో ముఖ్య భూమిక పోషిస్తూ శాసనమండలిలో తెలంగాణ సబ్బండ వర్గాల ప్రజల గొంతుకై నిలిచి ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేసి తెలంగాణ అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని కోరారు.

## నిందితులను కఠినంగా శిక్షించాలి

- పివైఎల్ జిల్లా అధ్యక్షులు నల్గొండ నాగయ్య

**విశాలభారతి, ఆత్మకూర్:** పశ్చిమ బెంగాల్లో జూనియర్ డాక్టర్ ని అత్యాచారం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని ఆత్మకూరు మండలం తుమ్మల పెంపహాడ్ గ్రామంలోపివైఎల్, పిఓడబ్ల్యు, అంగన్వాడీ టీచర్స్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పివైఎల్ జిల్లా అధ్యక్షులు నల్గొండ నాగయ్య పిఓడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కంచర్ల నర్సక్క పాల్గొని మాట్లాడుతూ దేశవ్యాప్తంగా మహిళలపై అత్యాచారాలు, హత్యలు నిత్యకృత్యమైనయని, వీటిని అరికట్టడంలో పాలకులు నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. మహిళా ముఖ్యమంత్రిగా ఉన్న పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో ఆర్ జి కార్ మెడికల్ కాలేజ్ లోని సెమినార్ హాల్లో జూనియర్ డాక్టర్ పై పదిమంది అత్యాచారం, హత్య చేయడం దుర్మార్గమైన విషయం అన్నారు. ఇలా రెచ్చిపోతున్న దుండగులు పసిపిల్లల నుండి పండు ముసలి వరకు కూడా అత్యాచారాలు చేస్తూ యదేచ్ఛగా తిరుగుతున్నారు. ప్రతిరోజు ఇలాంటి ఘటనలు జరుగుతున్న పాలకులు ఎందుకు ఆపలేకపోతున్నారు. ఇందులో బంధువులు కొడుకులు, సంబంధించిన వాళ్ళు ఉండడం వలన ఇలాంటి ఘోరాలు పదే పదే జరుగుతున్నాయి. బస్సుల్లో, రైళ్లల్లో, హాస్పిటల్లో, స్కూళ్లలో ఎక్కడ చూసినా అత్యాచారాలు పెరిగిపోతున్నాయి. దేశం అభివృద్ధి చెందుతుందని పదేపదే చెబుతున్న ప్రధాని నిర్భయ లాంటి చట్టాన్ని తీసుకొచ్చిన, ఎన్కౌంటర్లు చేసిన ఎందుకు ఇలాంటి ఈ గోరాలను ఆపలేకపోతున్నారు. ఈ కార్యక్రమంలో అలుగుబెల్లి వాణిశ్రీ, వి బి కే పల్ల పద్మ, అంగన్వాడీ టీచర్స్ లక్ష్మమ్మ, గంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
vishalabharathi Telugu Daily
www.vishalabharati.com
epaper:vishalabharati.com
జనరల్ న్యూస్
సోమవారం, 19.08.2024
హైదరాబాద్




# రైతు రుణమాఫీ చారిత్రాత్మకం

- మాజీ యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు రమేష్

**భీమదేవరపల్లి విశాల భారతి** ఇచ్చిన హామీ ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం మూడు విడతల్లో రెండు లక్షల వరకు ఉన్న రైతుల రుణాలను మాఫీ చేయడం చారిత్రాత్మకమని మాజీ యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు గజ్జల రమేష్ అన్నారు. అనంతరం మండలంలోని గట్ల నర్సింగాపూర్ గ్రామంలో అకాల మృతి చెందిన పలు కుటుంబాలను ఆదివారం ఆయన పరామర్శించారు. మృతుల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబానికి మనోధైర్యం కల్పించారు. మృతుల కుటుంబాలకు నిత్యవసర సరుకులను అందించారు. ఈ కార్యక్రమంలో బొల్లంపల్లి రాజు, నారాయణ రావు, జోసెఫ్, సంపత్, శ్రావణ్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



# భూమి హక్కు చట్టాలపై రౌండ్ టేబుల్ సమావేశం

**భీమదేవరపల్లి, విశాల భారతి** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ శాసనాలను ఏకీకృతం చేయుటకు సవరించుటకు బిల్లును నిర్విఘ్నంగా అమలు చేయాలని రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని కొత్తపెల్లిలో జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి కొంగల రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధరణిని బంగాళాఖాతంలో కలుపుతానని చెప్పిన రేవంత్ రెడ్డి దీనిని చట్టం చేసే ప్రయత్నం కొనసాగుతుందని ఆరోపించారు. ప్రతి గ్రామాన్ని యూనిట్ గా తీసుకొని గ్రామస్థాయి నుండి రెవెన్యూ అధికారులను నియమించాలన్నారు. ఒక యూనిట్ నెలకొల్పి శిస్తు వసూలు చేస్తూ దానిని ప్రభుత్వమే చెల్లించాలన్నారు. గతంలో లాగానే రెవెన్యూ రికార్డులను నమోదు చేసి రికార్డులను మైంటైన్ చేస్తూ పబ్లిక్ గెజిట్లో పెట్టాలన్నారు. ప్రతి రికార్డులో కౌలుదారు పట్టదారు రికార్డు చేసి కౌలుదారు చట్టాన్ని పూర్తిస్థాయిలో సవరణ చేసి వారికి ప్రభుత్వ పరంగా సాగుకే సహాయం చేయాలని రైతు బీమా పంట నష్టం హక్కులను కల్పించాలని వారు పేర్కొన్నారు. ఈ సమావేశంలో సూచించిన విషయాలను రాష్ట్ర, కేంద్రానికి పంపించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర కౌలు రైతు సంఘం అధ్యక్షుడు నెట్టెం నారాయణ, మర్రి శ్రీనివాస్ జిల్లా సమితి నాయకులు మడ్డి రాజారాం, మనోహర్, మోహన్, కొమురవెల్లి రైతు నాయకులు పాల్గొన్నారు.

# సర్వాయి పాపన్న గౌడ్ పర్యాటక కేంద్ర అభివృద్ధికి రూ.4.70 కోట్ల నిధులు

- హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంత సుధాకర్



**సైదాపూర్, విశాల భారతి** మండలంలోని సర్వాయిపేట మహ్మదాపూర్ గ్రామాల నడుమ కొమ్ము గుట్ట పై ఉన్న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374 వ జయంత సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ప్రాంతాల పర్యాటక కేంద్రాల అభివృద్ధి కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మొదటి విడతగా రూ 4.70కోట్ల నిధులు విడుదలకు సహకరించిన బిసి సంక్షేమ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంత సుధాకర్ హర్షం వ్యక్తం చేస్తూ,కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మొఘలాయిల మీద తిరుగుబాటు చేసిన బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న అని,గోల్కొండ ను ఏలిన బహుజన వీరుడని,సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చరిత్రను పాఠ్య పుస్తకాల్లో చేర్పించాలని,ప్రభుత్వం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి,వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహించాలని అన్నారు. బహుజన వీరుడు పోరాట స్ఫూర్తి నాయకుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అనితెలిపారు. తెలంగాణ రాష్ట్రం సర్దార్ పాపన్న జయంతిని అధికారికంగా నిర్వహించడం చాలా సంతోషకరమైన విషయమని తెలిపారు.రాబోయే తరానికి పాపన్న సేవలు చాలా స్ఫూర్తిదాయకంగా ఉంటాయని అన్నారు, లండన్ మ్యూజియంలో సర్దార్ పాపన్న చిత్రాన్ని పెట్టడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. తెలంగాణ గీతంలో పాపన్న గౌడ్ చరిత్ర పాట రూపంలో మార్చడం గర్వకారణమన్నారు.



# వదు వరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

**చింతపల్లి, విశాల భారతి** చింతపల్లి మండలం, తీదేడు గ్రామానికి చెందిన ఎలగాపురి సోమేశ్వర్ రావు, అరుణల కూతురు శ్రావ్య శరత్ వివాహ వేడుకలకు దేవరకొండ ఎమ్మెల్యే నేనవత్ బాలు నాయక్ హైదరాబాద్ లో ఎస్ పి ఆర్ ఫంక్షన్ లో జరిగిన వివాహ వేడుకలలో పాల్గొని వదు వరులను ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో తీదేడు మాజీ సర్పంచ్ లు కాయితి జితేందర్ రెడ్డి, దాసరి శ్రీనివాస్ యాదవ్, వెంకటేశ్వర్ రావు,షైక్ బాలేమియా,మర్రు కమలకర్ రావు, తదితరులు పాల్గొన్నారు.



# మల్లన్న గుట్టకు వనభోజనాలకు వెళ్లిన గ్రామస్తులు

**చిగురుమామిడి, విశాల భారతి:** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఉల్లంపల్లి గ్రామస్తులు ఆదివారం మల్లికార్జున స్వామికి ప్రత్యేక పూజలు చేసి ,పట్నాలు వేశారు. గ్రామస్తులు పెద్ద ఎత్తున కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో వనభోజనాలకు వెళ్లారు. మల్లికార్జున స్వామి గుట్ట వద్దకు ఊరంతా వనభోజనాలకు వెళ్లడంతో గుట్ట వద్ద పండుగ వాతావరణం నెలకొంది. వర్షాలు సమృద్ధి కురిసి పంటలు బాగా పండాలని ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# పేదల పక్షపాతి ఝాన్సీ రెడ్డి



**తొర్రూరు, విశాలభారతి:** పేదల పక్షపాతి ఝాన్సీ రెడ్డి అని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ అధ్యక్షుడు హనుమాండ్ల తిరుపతిరెడ్డి అన్నారు. డివిజన్ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు మెరుగు మల్లేశం గౌడ్ ఆధ్వర్యంలో అమ్మాపురం రోడ్డులోని భద్రకాళి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో మండల అధ్యక్షుడు సుంచు సంతోష్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు.దుబ్బ తండాలో కాంగ్రెస్ నాయకులు ధారావత్ సోమన్న ఆధ్వర్యంలో ఆంజనేయ స్వామి ఆలయంలో పూజలు నిర్వహించి,మొక్కలు నాటి కేక్ కట్ చేశారు. ఎస్సీ కాలనీలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు మాజీ సర్పంచ్ పెదగాని సోమయ్య, తొర్రూర్ మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, కూరగాయల మార్కెట్ లో మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు దొంగరి రేవతి శంకర్,బిజ్జాల మాధవి అనిల్, కంటయపాలెం రోడ్ లో ఇరానీ చాయ్ నిర్వాహకులు, బస్టాండ్ సెంటర్ లో కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం, పాల కేంద్రం వద్ద యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు బసనబోయిన మహేష్ యాదవ్ ల ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. విశ్రాంతి భవనంలోని యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో రక్తదాన కార్యక్రమం చేపట్టారు.గెస్ట్ హౌస్ లో మున్సిపల్ 2వ వార్డు కౌన్సిలర్ తూనం రోజా ప్రభుదాస్,కాంగ్రెస్ నాయకులు తూనం శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మహా అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో మాజీ టిపిసిసి సభ్యుడు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాతోత్ హమ్య నాయక్, పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరి ప్రసాద్,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ మండల అధ్యక్షుడిగా నల్ల భూపాల్ రెడ్డి



**అనంతగిరి, విశాలభారతి:** టిఆర్ఎస్ పార్టీ అనంతగిరి మండల అధ్యక్షుడిగా చనుపల్లి గ్రామానికి చెందిన నల్ల భూపాల్ రెడ్డి ని ఏకగ్రీవంగా ఆ పార్టీ నాయకులు ఎన్నుకున్నారు. కోదాడ మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ బొల్లం మల్లయ్య యాదవ్ ఆదేశాల మేరకు ఆదివారం పార్టీ మండల ముఖ్య నాయకులు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో నూతన అధ్యక్షుడుగా భూపాల్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు భూపాల్ రెడ్డిని పలువురు పార్టీ నాయకులు శ్రేయోభిలాషులు అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన పార్టీ అధ్యక్షుడు భూపాల్ రెడ్డి మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన పార్టీ రాష్ట్ర నాయకత్వానికి, జిల్లా పార్టీ నాయకత్వానికి, మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ కు, మండల పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. మండలంలో పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో అనంతగిరి మండల నాయకులు పి .వీరయ్య, మట్టపల్లి పుల్లయ్య గౌడ్, అఫ్జల్, వెంపటి నాగమణి, భూక్య శ్రీనివాస రావు, భూక్యా బోస్, యాకూబ్, నేరెళ్ల సైదులు యాదవ్, ఏడుకొండలు, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా తీజ్ ఉత్సవ వేడుకలు

- గోర్ బంజారా తీజ్ ఉత్సవ కమిటీ
- కురవి మండల కేంద్రంలో తీజ్ నిమజ్జనం
- సంస్కృతి సాంప్రదాయం కాపాడడమే మా లక్ష్యం
- కన్వీనర్ దేవేందర్ నాయక్

**కురవి, విశాలభారతి:** మండల కేంద్రంలోని గోర్ బంజారా తీజ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా తేజ్ నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి, ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు భీమా నాయక్, సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు సంజీవ నాయక్ గారు హాజరయ్యారు. వారు మాట్లాడుతూ గోర్ బంజారాల ప్రత్యేక ఆరాధ్య పండుగ తీజ్ అని, ప్రతి ఏటా ఈ పండుగను పెళ్లి కానీ గిరిజన యువతులు ఘనంగా నిర్వహిస్తారని, బంజారాల సంస్కృతి సాంప్రదాయాలకు ప్రత్యేక పండుగ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ కన్వీనర్ దేవందర్, కొ ఆర్డినేటర్ శివ వర్మ నాయక్, కొ కన్వీనర్ ప్రవీణ్ నాయక్,నవీన్ నాయక్, మండల బిఆర్ఎస్ నాయకులు గుగులోతు రవి నాయక్, రాము నాయక్, ఎల్ హెచ్ పి ఎస్ నాయకులు విష్ణు నాయక్ పాల్గొన్నారు.



# ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

**చౌటుప్పల్, విశాలభారతి:** పట్టణ కేంద్రంలోని గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, వివిధ రంగాలకు చెందిన మహిళలు మున్సిపల్ చైర్మన్ మెన్ రెడ్డి రాజు గారి నివాసంలో రక్షాబంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతికైనా రక్షాబంధన్ తెలంగాణ మున్సిపల్ ఛాంబర్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, గాంధీ గ్లోబల్ ట్రస్ట్ చైర్మన్ గున్న రాజేందర్ రెడ్డి, ట్రాస్మా ఉపాధ్యక్షులు కే వి బి కృష్ణారావు గార్లకు రాఖీ కట్టి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ అధ్యక్షురాలు వెన్ రెడ్డి సంధ్య, ప్రధాన కార్యదర్శి శ్రీమతి డాక్టర్ ఉజ్జిని మంజుల, బొబ్బిళ్ళ సంధ్య, పోలోజు శ్రీలత, ముటుకులోజు నీరజ, మునుకుంట్ల పద్మ, సుర్వి మంజుల, యానాల రాధిక, బద్దం స్వప్న, పార్శి సంధ్య,విజయ, రజిత, శ్రీలత,మమత తదితరులు పాల్గొన్నారు.

# రాఖీలతో కళకళలాడుతున్న దుకాణాలు



**కరకగూడెం, విశాలభారతి:** మండల పరిధిలోని దుకాణాలు అన్ని సోమవారం జరగబోయే రాఖీ పండుగ సందర్భంగా రాఖీలతో దుకాణాలన్నీ కళకళలాడుతున్నాయి. రాఖీ పండుగ తరాలు మారినా తరుగని వన్నెతో తారతమ్యం లేకుండా అన్నాచెల్లెల్ల అనుబంధానికి అక్కాతమ్ముళ్ల ఆప్యాయతకు సాక్షిభూతమై అవనిపై అజేయంగా వర్ధిల్లుతున్న సంబరానికి రక్తబంధానికి రూపం రక్ష ఆత్మీయ బంధానికి ఆధారం రాఖీ ఆ రెండింటి సమ్మిళితమైన తోబుట్టువులైన తియ్యటి జ్ఞాపకం రక్షాబంధన్ ఈ సందర్భంగా కరకగూడెం మండలంలో రాఖీల విక్రయాలతో కళకళలాడుతున్న దుకాణాలు. దుకాణదారులు రాఖీల విక్రయాలలో ప్రజలు చూపిస్తున్న ఆరాధనను చూసి సంతోషిస్తున్నారు.



# సర్వాయి పాపన్న గౌడ్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

**బాల్కొండ,విశాలభారతి** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374వ జయంతి వేడుకలను భీంగల్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర సలహాదారులు పెద్ది వెంకట్రాములు హాజరై సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పెద్ది వెంకట్రాములు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మొగలు చక్రవర్తిని ఓడించిన యోధుడని,విప్లవ పోరాట సైన్యాన్ని తయారు చేసి ఎన్నో పోరాటాలకు స్ఫూర్తి గా నిలిచిన వీరుడని అన్నారు. ఆయన జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న సందర్భంగా అందరికీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. భీంగల్, మెండోరా గ్రామంలో రాష్ట్ర కల్లు గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అమరుల యాదిలో గౌడ గీతన్నల చైతన్య యాత్ర ముగింపు సదస్సు జరిపారు. అనంతరం కోయెడి నర్సింలు మాట్లాడుతూ కల్లు గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో గౌడ గీతన్నల చైతన్య యాత్ర ముగింపు సదస్సు కు హాజరైనవారందరికి ధన్యవాదాలు తెలిపారు. కల్లు గీత కార్మికుల సంఘం కోసం అహర్నిశలు పోరాడి బహుజన సామాజిక విప్లవ పోరాట ఉద్యమం కోసం 2000 మంది సైన్యాన్ని తయారు చేసి ఏకం చేసిన గొప్ప యోధుడు సర్వాయి పాపన్న గౌడ్ అని అన్నారు. కులస్తులందరికీ స్ఫూర్తి ప్రదాత అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ సర్వాయి పాపన్న గౌడ్ ను ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్ళవలసిన అవసరం ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో దశరథ్ గౌడ్,రామ్ చేందర్ గౌడ్,రామ గౌడ్, గంగాధర్ గౌడ్, లక్ష్మీనారాయణ గౌడ్,హనుమండుల్ గౌడ్, దేవేందర్,గణేష్ గౌడ్,సుమన్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



# అపూర్వంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**నూతనకల్, విశాలభారతి:** మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో 20082009 బ్యాచ్ 10వ తరగతి చదివిన విద్యార్థులు 15 సంవత్సరాల తర్వాత అపూర్వ సమ్మేళనం ఆదివారం మండల కేంద్రంలోని కేడిఆర్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తమ ఉద్యోగ భవిష్యత్తుకు పాఠశాల స్థాయిలోనే బంగారు పునాదులు వేసిన ఉపాధ్యాయులకు మెమొటోలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. అలనాటి జ్ఞాపకాలనే నెంబర్వేసుకుంటూ ఆయా ఉన్నత స్థానంలో ఉన్న సహచర విద్యార్థులను పలకరిస్తూ తమతో పాటు చదువుకొని ఆపదలో ఉన్న విద్యార్థులకు అపర్ణ అందిస్తూ వారి ఉన్నతక సహకరిస్తామని ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ కార్యక్రమంలో ఆనాటి ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# నేతకానిలకు ఏజెన్సీ హక్కులను కల్పించండి

- గోగు రణిల్, జాడి శ్రీను

**కరకగూడెం, విశాలభారతి:** మండల పరిధిలోని తుమ్మలగూడెం పంచాయితీలో రేగుల్ల గ్రామంలో నేతకాని కులస్తులు, కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల కు ఏజెన్సీ లో ఉన్న మా నేతకాని కులస్తులకు ఏజెన్సీ చట్టాలను వర్తింపచేయాలని నేతకానీ వారియర్స్ సంఘం నాయకులు జాడి శ్రీను,గోగు రణిల్ డిమాండ్ చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కరకగూడెం మండలం, రేగుళ్ళ నేతకాని కులస్తులు నేతకాని వారియర్స్ సంఘం గా ఏర్పడి రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా నేతకాని వారియర్స్ అది నాయకులు జాడి ఈశ్వర్ మాట్లాడుతూ నేతకాని ఆదేశాల మేరకు రెగుళ్ళ గ్రామంలో నేతకాని కులస్తులందరూ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశం నేతకాని కులస్తులు మాకు ఏజెన్సీలో ఏజెన్సీ చట్టాలు పూర్తిగా అమలు చేయండి అంటూ కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. తాతల ముత్తాతల కాలం నుండి తర తరాలుగా ఇక్కడే ఉంటున్నామని, పత్తి లేని సమయంలోనే అడవిలో నుంచి పత్తి ఏరుకొని దాని నుంచి రాట్నం పై సన్నని దారం లాగా దొడ్డు దారం తీసి కొమ్ముల నాడలతో అడవి చెట్ల కర్రల సహాయంతో ధోనుగాతో, చీపురు గడ్డి యర్లతో కుంచెలు తయారు చేసి బట్టలు నేసిన చరిత్ర గల కులమని అన్నారు. చెట్ల, బంక, పండ్లు , ఫలాలు ఏరుకుంటూ అమ్ముకుంటూ కొండల్లో , కోనల్లో అడవిలో పుట్టి, అడవిలో పెరిగిన మా కులస్తులకు ఏజెన్సీ పేరుతో హక్కులు కల్పించకపోవడం బాధాకరమని అన్నారు. ఇకనైనా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచన చేయాలని, తక్షణమే మా కులస్తులకు ఏజెన్సీ చట్టాలు వర్తింపజేసేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.



## సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను ఆచరణలో పెట్టాలి

■ **ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**

**వనపర్తి, విశాల భారతి::**బహుజనుల హక్కులకై పోరాడిన మహా యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలను ఆచరణలో పెట్టేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి అన్నారు. సర్వాయి పాపన్న 374వ జయంతిని పురస్కరించుకొని ఆదివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో బి.సి.సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్ తో కలిసి ముఖ్య అతితులుగా హాజరై సర్వాయి పాపన్న చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ... ఆ రోజుల్లో ఉన్న పరిస్థితులను ఎదుర్కొని బహుజనులకు జరిగిన అన్యాయాన్ని ఎదిరించి న్యాయం చేశారన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు బహుజనులకు చేరడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. సర్వాయి పాపన్న ఆశయాలను సాధించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. అదనపు కలెక్టర్ యం. నగేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మాజీ జడ్పీటిసి వామన్ గౌడ్, సంఘ నాయకులు, జిల్లా అధికారులు సైతం సర్వాయి పాపన్న చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.






## బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి

■ **అమ్మవారికి మాజీ ప్రోటెం చైర్మన్ భూపాల్ రెడ్డి పూజలు**

**పటాన్ చెరు(రామచంద్రాపురం), విశాల భారతి:** శ్రావణ మాసం సందర్భంగా పోచమ్మ గుడిలో అంగరంగ వైభవంగా నిర్వహించిన బోనాల ఉత్సవాల్లో భారతీనగర్ డివిజన్ కార్పొరేటర్ సింధూ ఆదర్శ్ రెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. డివిజన్ పరిధిలోని ఇక్రిశాట్ ఫెన్సింగ్ ఏరియాలో క్రాంతి యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల వేడుకల్లో కార్పొరేటర్ సింధు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుంటూ పండుగలను జరుపుకోవాలన్నారు. పూజల అనంతరం ఆలయ కమిటీ సభ్యులు కార్పొరేటర్ సింధును ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రామచంద్రపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జగన్నాథ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**అమ్మవారికి భూపాల్ రెడ్డి ప్రత్యేక పూజలు..**

బోనాల ఉత్సవాల్లో భాగంగా ఆదివారం రామచంద్రాపురం, భారతి నగర్ డివిజన్ బొంబాయ్ కాలనీలో గల పోచమ్మ ఆలయం, ఆర్.సి.పురంలోని ఐదు గుడులు, ఎస్సి కాలనీ పోచమ్మ ఆలయాలల్లో ముఖ్య శాసన మండలి మాజీ ప్రొటెమ్ చైర్మన్ భూపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన దేవాలయాలు ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నేత ఆదర్శ్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ తొంట అంజయ యాదవ్, కుమార్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



## టిప్పర్ లారీ బోల్తా.. తృటిలో తప్పిన ప్రమాదం

**వనపర్తి, విశాల భారతి::** జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న బహుళ అంతస్తులలో జరుగుతున్న పనులు భాగంగా టిప్పర్ లారీ డస్ట్ తీసుకొస్తూ పోస్తున్న సమయంలో డ్రైనేజీలో బోల్తా పడింది. నిర్వాహకుల అశ్రద్ధగా ఉండడంతో ఈ ప్రమాదం జరిగినట్లు షాపుల నిర్వాహకులు తెలిపారు. అసలే ఆదివారం కావడంతో ఆ చుట్టూ పరిధిలో రాఖీ పండుగ సందర్భంగా రాఖీ పెట్టుకొని క్లైవిక్ తయారు చేస్తున్న వ్యాపారులు, బట్టలు అమ్ముకునే వ్యాపారులకు ఆస్తి నష్టం జరిగినట్లు వారు ఆవేదన వ్యక్తం చేశారు. బోల్తా పడిన టిప్పర్ లారీ క్రేను , జెసిబి సహాయంతో డ్రైనేజీ నుంచి తీశారు. విషయం తెలుసుకున్న ఎస్సై రామరాజు సంఘటన స్థలానికి చేరుకొని టిప్పర్ లారీని వెలికి తీయించి, ట్రాఫిక్ ను క్లియర్ చేశారు.




## రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

■ **బీఆర్ఎస్ దొంగ ధర్నాలను ప్రజలు పట్టించుకోరు**

■ **ముత్యాల సునీల్ కుమార్**

**బాల్కొండ, విశాల భారతి** రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని, బీఆర్ఎస్ దొంగ ధర్నాలను ప్రజలు పట్టించుకోరని బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ అన్నారు. ఆదివారం మోర్తాడ్ మండల కేంద్రంలోని ప్రజా నిలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుణమాఫీ ప్రక్రియ పూర్తికాకుండానే, మూడో విడత రుణమాఫీ రాకముందే రుణమాఫీ కాలేదని ధర్నా చేస్తున్నట్లు ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి,బీఆర్ఎస్ పార్టీ ప్రకటించడం పట్ల ప్రజలు నవ్వుకుంటున్నారని,వారి దొంగ ధర్నాలను ప్రజలు పట్టించుకోరని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటను నిలబెట్టుకుని రుణమాఫీ ప్రక్రియను మొదలు పెట్టారని అన్నారు. బీఆర్ఎస్ నిర్వహించిన రుణమాఫీ ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న చాలామంది బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు లక్షల రూపాయల రుణమాఫీ జరిగిందన్నారు. ధర్నలో ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి రుణమాఫీ జరిగిందా లేదా అని అడిగితే చేతులు అడ్డంగా ఊపారని, వారి మనస్సాక్షిగా రుణమాఫీ జరిగిందో లేదో గుండెల మీద చేయి వేసుకొని ఆలోచించుకోవాలని తెలిపారు. ప్రభుత్వం రైతు రుణమాఫీకి 31 వేల కోట్ల రూపాయలను కేటాయించిందని ఇప్పటికీ 18,500 కోట్ల రూపాయలు మాత్రమే రుణమాఫీ జరిగిందని మరో 12,5000 వేల కోట్ల రూపాయలు రుణమాఫీ జరగాల్సిన అవసరం ఉందని అన్నారు. బ్యాంకు టెక్నికల్ సమస్యల వల్ల కొంత మందికి రుణమాఫీ కాలేదని అలాగే రేషన్ కార్డు లేకపోవడం వల్ల తెలంగాణ రాష్ట్రంలో ఆరు లక్షల 50 వేల కుటుంబాలకు రుణమాఫీ జరగలేదని ఇప్పుడు ఈ సమస్యలను పరిష్కరించి కుటుంబాలను గుర్తించి టెక్నికల్ సమస్యలను సవరించి రుణమాఫీ చేసే బాధ్యత ప్రభుత్వాన్నిదని రైతులు ఎవరు అధైర్య పడద్దని దొంగ ధర్నాలకు వెళ్ళ వద్దని సూచించారు. భీంగల్, వేల్పూర్ మండల రైతులకు ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి నీరు అందించక తీవ్ర అన్యాయం చేశారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వమని ప్రతి రైతును కాపాడుకునే బాధ్యత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్నిదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, జిల్లా ఉపాధ్యక్షులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ మున్సిపల్ చైర్మన్, సొసైటీ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు,యువజన సంఘాల అధ్యక్షులు,మైనారిటీ అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.




## ప్రభుత్వం దివ్యాంగులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి

■ **కాళ్ల జంగయ్య**

**చింతపల్లి, విశాల భారతి** దేవరకొండ పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల సామాజిక సేవసదన్ భవనంలో జరిగిన వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి సీనియర్ నాయకులు శ్రీరామదాసు వెంకటాచారి ఆధ్వర్యంలో ఆదివారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విహెచ్ పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ల జంగయ్య హాజరై మాట్లాడుతూ ఎన్నికల కాలంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ తాము అధికారంలోకి రాగానే వృద్ధులకు, వితంతువులకు, ఒంటరి మహిళకు, బీడీ కార్మికులకు, చేనేత కార్మికులకు 4016 రూపాయలు పెన్షన్, వికలాంగులకు 6016 రూపాయలు పెన్షన్లు ఇస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం ఏర్పడి ఎనిమిది నెలలు గడిచినా రేవంత్ రెడ్డి ప్రభుత్వము ఇంతవరకు పెన్షన్ ఎప్పుడు ఇస్తారనేది స్పష్టత ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని డిసెంబర్ 9 నుండి ఇస్తానన్న పెంచిన పెన్షన్ ఇవ్వాలని, డిమాండ్ చేశారు. అలాగే బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించాలని, మిగిలిన మూడు లక్షల మందికి వెంటనే కొత్త పెన్షన్ మంజూరు చేయాలని, ఆగస్టు 28వ తేదీ వికలాంగుల హక్కుల పోరాట దినోత్సవం సందర్భంగా హైదరాబాదులో భారీ సమావేశం నిర్వహించబోతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పెరిక శ్రీనివాసులు, వి హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షుడు కొమ్ము హరికుమార్, జిల్లా మహిళా అధ్యక్షురాలు చైతన్య రెడ్డి, హెచ్ పి ఎస్ సీనియర్ నాయకులు చీమల వెంకటేష్ యాదవ్, విహెచ్పిఎస్ నియోజకవర్గ ఇన్చార్జిలు తదితరులు పాల్గొన్నారు.



## మురికి కాలువ పరిశీలించిన ఎమ్మెల్యే

**ధర్పల్లి విశాల భారతి** ధర్పల్లి మండలంలోని దమన్న పేట్ రోడ్డు నుండి పోలీస్ స్టేషన్ వరకు ఉన్న మురికి కాలువను రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి పరిశీలించారు. గతంలో ఏ రాజకీయ నాయకుడు కూడా ఈ సమస్య పట్టించుకోలేదని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అండగా ఉండి మురికి కాలువల మరమ్మతులు చేపడతామని అన్నారు. తన వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాల్ రాజ్, చెలిమెల నర్సయ్య, మిట్టపల్లి గంగారెడ్డి, చెలిమెల శ్రీనివాస్, సొసైటీ చైర్మన్ చెలిమెల మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.



## బహుజన విప్లవ వీరుడు సర్వాయి పాపన్న గౌడ్

**చింతపల్లి, విశాల భారతి** బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని తెలంగాణ గౌడ కల్ల గీత సంఘాల సమన్వయ కమిటీ మండల అధ్యక్షులు అనంతుల వెంకటయ్య గౌడ్,అనంతుల పెద్ద జంగయ్య గౌడ్, అనంతుల మల్లేష్ గౌడ్ అన్నారు. పాపన్న గౌడ్ 374వ జన్మదిన వేడుకలను ఘనంగా కుర్మేడు గేట్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోల్కొండను ఏలిన మొదటి విప్లవ వీరుడు బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని వారన్నారు. దొరల దోపిడీని , జమీందారుల జాగీర్ను , పెత్తందారుల పెత్తనాన్ని , ఆధిపత్య వర్గాల ఆగడాలను భరించలేక అడ్డమైన పన్నులను అడ్డూ అదుపూ లేకుండా వేసి అన్యాయంగా ప్రజల కష్టార్జితాన్ని దోచుకునే తుష్కర సైన్యాన్ని ఎదిరించి, బహుజనులు కేవలం కులవృత్తులే కాదు కత్తి పట్టి కదనరంగంలో కవాతు చేస్తూ శత్రువుల గుండెలను చీల్చగలరని నిరూపించారు బహుజన ధీరుడు సర్దార్ సర్వాయి పాపన్న అని అన్నారు. తాను కత్తి పట్టిన మరుక్షణం నుండి తన స్నేహితులు.. చాకలి సర్వన్న , మంగలి మసన్న , కుమ్మరి గోవిందు , జక్కుల పెరుమాళ్ళు , దూదేకుల పేరు , కొత్వాల్ మీరు ల సహాయంతో వేల సంఖ్యలో బహుజన సైన్యాన్ని ఏర్పాటు చేసి ప్రజల కష్టాన్ని అక్రమంగా దోచుకుని నిర్మించుకున్న దొరల గడీలను కొల్లగొట్టి అక్కడి సంపదనంతా ప్రజలకు పంచిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి హరి నాయక్, కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీటీసీ ఉప్పు శ్రీశైలం, గౌని జంగయ్య గౌడ్,రాటకొండ నరేంద్ర ప్రసాద్,జెల్లా నరసింహ గౌడ్ , పందుల. యాదయ్య గౌడ్, కళ్ళు గీత కార్మికుల సంఘం గ్రామ శాఖ అధ్యక్షులు గౌని రవి గౌడ్, తదితరులు ఉన్నారు.



## బహుజన రాజ్యాధికార పోరాట యోధుడు సర్వాయి పాపన్న

**చిగురుమామిడి, విశాల భారతి** బహుజన రాజ్యాధికార పోరాట యోధుడు, మొగలయి దౌర్జన్యాలను ఎదిరించి తెలంగాణ ప్రాంతాన్ని కాపాడిన ధీరుడు సర్దార్ సర్వాయి పాపన్న అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి పేర్కొన్నారు.ఆదివారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి గౌడ సంఘం నాయకులు పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పాపన్న జయంతిని జరుపుకోవడం చాలా సంతోషమని,సర్దార్ సర్వాయి పాపన్న ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. అనంతరం పెద్ద ఎత్తున స్వీట్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ రవీందర్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు షాబుద్దీన్,సంఘం మండల అధ్యక్షులు బొమ్మగాని వెంకటేశం గౌడ్,ఎస్ ఎల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే కృషితోనే గ్రామ పంచాయతీగా గర్రెపల్లె

■ **బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దోకిడి తిరుపతి**




**సైదాపూర్, విశాల భారతి** మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ బాబు కృషితోనే సోమరం గ్రామపంచాయతీ పరిధిలోగల గర్రెపల్లి గ్రామపంచాయతీగా ఏర్పడబోతుందని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దోకిడి తిరుపతి అన్నారు. ఆదివారం ఆయన మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దశాబ్దాలుగా తమ గ్రామము అభివృద్ధికి ఆమడ దూరంలో కొట్టుమిట్టాడుతుండేదని అన్నారు. గ్రామానికి రోడ్డు సౌకర్యం లేక ఇబ్బందులు ఎదుర్కొన్నామని పేర్కొన్నారు. కనీసం తాగడానికి మంచి నీళ్లు కూడా దొరకని పరిస్థితి ఉండేదని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాకాలంలో పరిస్థితి మరీ దారుణంగా ఉండేదని అన్నారు. ఇలాంటి తరుణంలో గ్రామస్తులతో సమావేశము ఏర్పాటు చేసి గ్రామపంచాయతీ ఏర్పాటు ఆవశ్యకతను వారికి వివరించానని పేర్కొన్నారు. గ్రామస్తుల సహకారంతో ప్రజాప్రతినిధులు అధికారులను కలిసి తమ గోడు వెళ్ళబోసుకున్నామని పేర్కొన్నారు. 2014వ సంవత్సరం నుంచి గ్రామపంచాయతీ ఏర్పాటు కోసం పోరాడుతున్నామని పేర్కొన్నారు. ఈ క్రమంలో అప్పటి ఎంపీలు ఒడితల లక్ష్మీకాంతారావు, బోయినపల్లి వినోద్ కుమార్, అప్పటి ఎమ్మెల్యే ఒడితల సతీష్ బాబును పలు మార్లు కలిసి గ్రామంలో నెలకొన్న సమస్యలను గురించి వివరించడం జరిగిందన్నారు. అప్పుడు ఎమ్మెల్యే వెంటనే స్పందించి తాగునీటి సౌకర్యంతో పాటు గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించేలా అప్పటికప్పుడే అధికారులను ఆదేశించారన్నారు. ఎల్లమ్మ గుడి నుంచి గర్రెపల్లె మీదుగా సైదాపూర్ రోడ్డు వరకు రోడ్డు మంజూరు చేయించి నిధులు తెప్పించారన్నారు. ప్రస్తుతం గ్రామంలో రోడ్డు సౌకర్యంతో పాటు తాగునీటి సౌకర్యం కల్పించడంతో గ్రామస్తులకు ఇబ్బందులు తప్పాయన్నారు. గ్రామ పంచాయతీగా ఏర్పడితే మరింత అభివృద్ధి చేసుకోవచ్చనే ఉద్దేశంతో లక్ష్మీ కాంతారావు, వినోద్ కుమార్, ఒడితల సతీష్ బాబు కు విన్నవించామన్నారు. సతీష్ బాబు వెంటనే అధినేత కెసిఆర్ దృష్టికి తీసుకెళ్లి కొత్త పంచాయతీ ఏర్పాటుకు దోహదం చేశారన్నారు. కొత్త పంచాయతీల ఏర్పాటుకు సంబంధించిన ఫైలు గవర్నర్ దగ్గర పెండింగ్లో ఉండడం, అంతలోనే అసెంబ్లీ ఎన్నికల కోడ్ రావడం కారణంగా ప్రకటన వెలువడటంలో కొంత జాప్యం ఏర్పడిందన్నారు. తాజాగా గవర్నర్ ఆ ఫైల్ ను ఆమోదించడంతో గర్రెపల్లి కొత్త పంచాయతీగా ఏర్పాటుకు మార్గం సుగమయింది అన్నారు. తాజా మాజీ ఎమ్మెల్యే సతీష్ బాబు కృషితోనే గర్రెపల్లి గ్రామ పంచాయతీగా ఆవిర్భవించబోతుందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తుల తరపున ఆయన సతీష్ బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## సర్వాయి పాపన్న గౌడ్ జీవితం అందరికీ ఆదర్శం



**మంచిర్యాల, విశాల భారతి** అంబేద్కర్ విద్యార్థి సంఘం ఏ బి ఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా సర్వాయి పాపన్న 374 వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఉమ్మడి అదిలాబాద్ జిల్లా అధ్యక్షులు శనిగారపు స్వామి మాట్లాడుతూ, సర్వాయి పాపన్న గౌడ్ సామాన్యుడిగా జన్మించి ఆధిపత్య కులాల అధికారాన్ని, బానిసత్వాన్ని ధిక్కరించి దళిత, బహుజనులను రాజ్యాధికారం వైపు నడిపిన తొలి బహుజన రాజు పాపన్న అన్నారు. పాపన్న తెలంగాణలో అనేక కోటలను నిర్మించి ఢిల్లీ సుల్తానులను, మొగలులను ఎదిరించారు. 17వ శతాబ్దానికి చెందిన బహుజన రాజుగా చరిత్ర పుటల్లోకి ఎక్కిన సర్వాయి పాపన్న ,తన జీవితం అందరికీ ఆదర్శమని ఎలాంటి పరిస్థితులు ఎదురైనా బడుగు బలహీన వర్గాల కోసం పాటుపడ్డారని భవిష్యత్తు తరాలకు సర్వాయి పాపన్న స్ఫూర్తి గాథలు తెలియజేయాలని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కోలాపురి రవి, సంగం శ్రవణ్, భీమేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## సాక్ష్యం చెప్పొద్దని గొడ్డలితో దాడి

**భీమదేవరపల్లి, విశాల భారతి** ఓ కేసులో సాక్ష్యం చెప్పొద్దంటూ గొడ్డలితో దాడి చేసిన ఘటన హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం గట్ల నర్సింగాపూర్ గ్రామంలో శనివారం రాత్రి చోటు చేసుకుంది. ముల్కనూర్ ఎస్సై సాయిబాబు తెలిపిన వివరాల మేరకు... కోల సుమలత, భర్త పోచయ్య దంపతులపై అదే గ్రామానికి చెందిన గూళ్ల రాజు ఓ కేసు విషయంలో సాక్ష్యం చెప్పొద్దంటూ మొదట వాగ్వాదానికి దిగాడు. కొద్దిసేపటికి గొడ్డలితో ఇంటి తలుపులను కొడుతుండగా పోచయ్య తలుపులు తీశాడు. అక్రమంగా ఇంట్లోకి చొరబడి పోచయ్య పై గొడ్డలితో దాడి చేయబోతుంటే పోచయ్య కొడుకు వెంకటేష్ అడ్డు రావడంతో తల వెనుక భాగంలో గొడ్డలితో దాడి చేసినట్లు తెలిపారు. అలాగే భార్య,భర్తల పై అసభ్య పదజాలంతో దూషిస్తూ దాడి చేసినట్లు తెలిపారు. వ్యతిరేకంగా సాక్ష్యం చెప్తావనే నెపంతో కుటుంబ సభ్యులపై దాడి చేశాడని తల్లి కోల సుమలత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



# నిందితులను అరెస్ట్ చేయాలి

■ సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపి న్యాయం చేయాలి

**బెల్లంపల్లి, విశాల భారతి** మంచిర్యాల్ జిల్లా బెల్లంపల్లి లో ఏర్పాటుచేసిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు అల్లి సాగర్ యాదవ్ మాట్లాడుతూ,కలకత్తా నగరంలో విధులు నిర్వహిస్తున్న డాక్టర్ పై సభ్య సమాజం తలదించుకునే విధంగా అత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అత్యాచార నిందితులను గుర్తించి వారికి ఉరిశిక్ష విధించాలని డిమాండ్ చేశారు. సెంట్రల్ ప్రొటెక్షన్ యాక్ట్ అమలు చేయాలని కోరారు. మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలన్నారు. వైద్య విద్యార్థిని కుటుంబాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కలకత్తాలో సామూహిక అత్యాచారం జరిగిన వైద్య విద్యార్థిని కుటుంబాన్ని న్యాయం చేయాలని అత్యాచార నిందితులను వెంటనే శిక్షించాలని సెంట్రల్ ప్రొటెక్ట్ యాక్ట్ లాంటి చట్టాలనుఅమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్, రాకేష్, రాజు ,గణేష్, వంశీ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.





# అమ్మవారికి గోదావరి అంజిరెడ్డి పూజలు

■ రామచంద్రపురం ల ఘనంగా బోనాల వేడుకలు

**పటాన్ చెరు,విశాలభారతి:**శ్రావణమాసం బోనాల మహోత్సవం సందర్భంగా బిజెపి సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.
ఆదివారం రామచంద్రపురం పట్టణంలో బోనాల వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఐదుగుళ్ల పోచమ్మ దేవాలయంలో, రామచంద్రపురం పట్టణం లోని వివిధ అమ్మవార్ల దేవాలయాలను ఆమె దర్శించుకున్నారు. ఆలయాల కమిటీల అధ్వర్యంలో గోదావరి అంజి రెడ్డికి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు బలరాం, రవి కుమార్ యాదవ్, రామచంద్రాపురం డివిజన్ బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు బసమ్మ, ప్రధాన కార్యదర్శి సంతోషి, భారతి నగర్ డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు గీత, ఉపాధ్యక్షురాలు భగవద్గీత, సీనియర్ నాయకులు రాములు యాదవ్, జి.మలేష్, లక్ష్మణ్ గౌడ్, వెంకటేష్, శేఖర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



# వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే భూపతి రెడ్డి

**ధర్పల్లి విశాల భారతి** నిజామాబాద్ రూరల్ లో వివిధ శుభకార్యాలలో రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి పాల్గొన్నారు. ఆదివారం ధర్పల్లి మండలం హోన్నాజిపేట్ కు చెందిన కీ.శే కాంగ్రెస్ సీనియర్ నాయకులు మైలారం గంగారెడ్డి కుమారుడు వివాహ వేడుకల్లో పాల్గొని, నూతన వధూ వరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాలరాజ్, చెలిమెల నరసయ్య, మిట్టపల్లి గంగారెడ్డి, చెలిమెల శ్రీనివాస్, చెలిమెల చిన్నారెడ్డి, భగవంత్ రెడ్డి, బెల్దార్ కృష్ణ, జనార్దన్ రెడ్డి, బేతి శీను, మైలారం సుభాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# రహదారుల అభివృద్ధికి నిధులు కేటాయించండి

■ మంత్రి కోమటిరెడ్డిని కోరిన ఎమ్మెల్యే జిఎంఆర్

**పటాన్ చెరు,విశాలభారతి:**పటాన్ చెరు నియోజకవర్గంలో రహదారులను విస్తరించడంతో పాటు, మరమ్మత్తు పనులకు నిధులు కేటాయించాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డిని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. ఆదివారం బంజారాహిల్స్ లోని మంత్రి నివాసంలో కలిసి, వివిధ అంశాలపై చర్చించారు. ప్రధానంగా నియోజకవర్గంలోని ప్రజలు ఎదుర్కొంటున్న పలు రోడ్ల సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. నియోజకవర్గంలో ప్రతిష్టాత్మకమైన పరిశ్రమలు ఉండటంతో పాటు ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉండటంతో రోడ్లు తీవ్రంగా దెబ్బతిన్నాయని.. దీంతో వివిధ కాలనీల ప్రజలు, ఈ ప్రాంతంలో ఉన్న ఇంజనీరింగ్ చదివే విద్యార్థులు నిత్యం ప్రమాదాలబారిన పడుతున్నారని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ప్రధానంగా..పటాన్ చెరు నుంచి శంకర్ పల్లి వరకు ఉన్న డబుల్ లైన్ రోడ్డును నాలుగు లైన్లుగా విస్తరించాలని ఇందుకోసం 70 కోట్ల రూపాయలు కేటాయించాలని కోరారు. కిష్టారెడ్డిపేట నుంచి దౌల్తాబాద్ వయా రామేశ్వరబండ రోడ్డును సింగిల్ లైన్ నుంచి డబుల్ లైన్లుగా విస్తరించేందుకు 5 కోట్ల రూపాయలు, పటాన్ చెరు నుంచి మల్కాపూర్ రోడ్డు రిపేర్లకు 5.25 కోట్లు, బీహెచ్ఈఎల్ మోయిన్ గేటు నుంచి ఎన్.హెచ్9 వయా వెలిమెల రోడ్డు రిపేర్లకు 2.1 కోట్లు,గుమ్మడిదల నుంచి నూతనకల్ వయా కనుకుంట రోడ్డు విస్తరణకు 6.82 కోట్లు, రూపాయలను కేటాయించాలని శివనగర్ నుంచి కంజెర్ల రోడ్డు విస్తరణకు 2 కోట్ల రూపాయలను మంజూరీ చేయాలని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని కోరారు. ఎమ్మెల్యే అభ్యర్థన పట్ల సానుకూలంగా స్పందించిన మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి..ఎమ్మెల్యే ప్రతిపాదనలకు తక్షణం అంచనాలు తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. తెలంగాణ ప్రభుత్వం రోడ్ల మరమ్మత్తులు, విస్తరణ విషయంలో ప్రత్యేక ప్రణాళికతో ముందుకు పోతుందని మంత్రి ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.



# ఘనంగా దుర్గా మాత, పోచమ్మ అమ్మవారి బోనాలు

■ శుభాకాంక్షలు తెలిపిన ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి

**ఇబ్రాహీంపట్నం, విశాలభారతి:**ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలోని బొంగులూరు గంగానగర్ కాలనీలో దుర్గామాత , పోచమ్మ అమ్మవారి బోనాలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి హాజరయ్యారు. మహిళలు అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించారు. శివసత్తుల పూనకాలు, పోతురాజుల విన్యాసాలు, యువకుల కేరింతల మధ్య బోనాలు, తొట్టెల ఊరేగింపు నిర్వహించారు. గ్రామస్తులంతా పోచమ్మ తల్లి ఆలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా మర్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ వర్షాలు బాగా కురిపించి ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లేలా చూడాలని అమ్మవారిని కోరమన్నారు. ఊరంత చల్లగా, పాడి పంటలు బాగుండాలని, అందరూ ఆరోగ్యంగా ఉండాలని పోచమ్మ తల్లికి కోరామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మౌనిక ఉదయపాల్ రెడ్డి ,నరసింహారెడ్డి , విజయ , వసంత , పైళ్ల నరసింహారెడ్డి ,అరుణ తదితరులు పాల్గొన్నారు.



# సర్వాయి పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలి

■ పంతంగి వీరస్వామి గౌడ్

**సూర్యాపేట, విశాలభారతి** బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తితో దళిత, బహుజనలు రాజ్యాధికారం కోసం ఉద్యమించాలని చట్టసభల్లో బీసీలకు తగిన ప్రాధాన్యత కల్పించాలని తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ , తెలంగాణ సామాజిక ఉద్యమకారుడు పంతంగి వీరస్వామి గౌడ్ అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో తెలంగాణ తల్లి విగ్రహం దగ్గర సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 374వ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. సర్వాయి పాపన్నగౌడ్ మొగల్ చక్రవర్తుల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా నాడు పోరాటం చేసి గోల్కొండ కోటను ఏలిన యుద్ధ వీరుడు అని కొనియాడారు. 60 శాతం ఉన్న బీసీలకు అటు చట్టసభల్లో ఇటు మంత్రి పదవుల్లో ఏమాత్రం ప్రాధాన్యత లేదని ఐదు నుంచి పది శాతం ఉన్న అగ్రకులాలకు చెందిన వారు 50 శాతం పైబడి పదవులు దక్కించుకున్నారని అన్నారు. మహిళా బిల్లులో బీసీ మహిళలకు ప్రాథమిక కల్పించడంతోపాటు తెలంగాణ బీసీ కులాలకు తగిన న్యాయం చేకూర్చాలని అన్నారు. ప్రభుత్వం పాపన్న గౌడ్ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించడం మంచి పద్ధతి కానీ కొంతమంది అధికారికంగా చేయలేదని తెలిపారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చరిత్రను ప్రభుత్వాలు పాఠ్యపుస్తకాల్లో ముద్రించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ గౌరవ సలహాదారుడు దేవత్ కిషన్ నాయక్, గౌడ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు రేసు నాగయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



# ఎఐఎవైఎస్ బాలానగర్ డివిజన్ అధ్యక్షుడిగా ఎడ్ల నీతిష్ కుమార్

**కూకట్ పల్లి, విశాలభారతి:** అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంగం ఎఐఎవైఎస్ రాష్ట్ర కమిటీ సమావేశం రాష్ట్ర కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో బాలానగర్ డివిజన్ ఫెరోజ్ గూడకు చెందిన ఎడ్ల నితీష్ కుమార్ ను అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంగం బాలానగర్ డివిజన్ అధ్యక్షుడిగా నియమించారు. ఈ నియామక పత్రాన్ని సంగం జాతీయ కోఆర్డినేటర్ యస్. వరుణ్కుమార్, నితీష్కుమార్ లకు అందజేశారు. ఈ సందర్భంగా నితీష్ కుమార్ మాట్లాడుతూ నా పై నమ్మకంతో పదవి ఇచ్చినందుకు గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు కర్కనాగరాజుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. బాలానగర్ డివిజన్ పరిధిలో సంఘాన్ని బలోపేతం చేస్తూ దళితుల సమస్యల పరిష్కారానికై తన వంతు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంగం రాష్ట్ర అధ్యక్షుడు కాడారం వినయ్ కుమార్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు కర్క నాగరాజు,సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు దుర్గాప్రసాద్,రాష్ట్ర కోశాధికారి బి.ప్రమోదుకుమార్,గ్రేటర్ ఉపాధ్యక్షుడు యస్.వినయ్ కుమార్,నరేష్,ప్రభుదాస్,శంకర్, ఫణింద్ర,కర్కమహేష్,జి.భరత్,పవన్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా పోచమ్మ బోనాలు

■ పాల్గొన్న కాంగ్రేస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్ రెడ్డి

**ఇబ్రాహీంపట్నం,విశాలభారతి:**అబ్దుల్లాపూర్ మెట్ మండలంలోని అనాజ్ పూర్ గ్రామంలో ఆదివారం పోచమ్మ బోనాలు అంగరంగ వైభవంగా జరిగాయి. బోనాల ఉత్సవాలలో భాగంగా కాంగ్రేస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్ రెడ్డి కుటుంబ సభ్యులు అమ్మవారికి బోనం , నైవేద్యాన్ని సమర్పించారు. యువకుల కేరింతలు మధ్య బోనాలు, ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. గ్రామస్తులంతా పోచమ్మ తల్లి ఆలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా చిలుక మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ.. వర్షాలు బాగా కురిపించి ప్రజలు సుఖసంతోషాలతో ఉండేలా చూడాలని మొక్కుకున్నామన్నారు.
ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రజా పాలన లో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని అమ్మవారి ఆశీస్సులు అందరికి ఉండాలని అమ్మవారిని వేడుకోవడం జరిగిందనీ పేర్కొన్నారు.



# డాక్టర్ పై అత్యాచారం, హత్యకు పాల్పడ్డ దుండగులను శిక్షించాలి

**వనపర్తి, విశాల భారతి :** జిల్లాలో డాక్టర్స్ చేస్తున్న ఆందోళనకి మద్దతుగా ఐద్వా మద్దతు ప్రకటించడం జరిగింది. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా )ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో క్రొవ్వొత్తులతో నిరసన తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఏ లక్ష్మి మాట్లాడుతూ... డాక్టర్ పై హత్యాచారానికి హత్యకు పాల్పడిన వాళ్లని బహిరంగంగా శిక్షించాలి. ఎందుకంటే దేశంలో కులము, మతం, ఉన్నవాడు, లేనివాడు ,తాగుబోతోడు ,తిరుగుబోతుడు అనే తేడా లేకుండా కేవలం వాళ్ల ప్రాణాలను కాపాడడమే నా బాధ్యతని భావించే ఒకే లక్ష్యంతో పనిచేసే వ్యక్తి ఎవరైనా ఉన్నారంటే అది కేవలం డాక్టర్లు మాత్రమే. డాక్టర్లకు కూడా రక్షణ కల్పించకపోతే ఇంకెవరికి రక్షణ కల్పిస్తారు అని అన్నారు. వయసుతో సంబంధం లేకుండా మత్తు పదార్థాలకు అలవాటు పడి చిన్నపిల్లల్ని, వృద్ధుల్ని, మహిళల్ని గుడిలో, బడిలో, రోడ్లపైన ఆఖరికి డ్యూటీలో ఉన్న డాక్టర్లపై కూడా విచ్చలవిడిగా మృగాలు లాగా ప్రవర్తిస్తుంటే ప్రాణాలు తీ తీస్తుంటే నిర్భయ దిశ ఫోక్సో చట్టాలు ఉండి కూడా ఎవరికి న్యాయం జరిగే పరిస్థితి మన దేశంలో లేదు ప్రభుత్వం దాన్ని కప్పిపుచ్చేందుకు ఒక్కరిని తెరపై చూపిస్తూ నేనే అత్యాచారం చేశాను అని బహిరంగంగా చెప్పడంలో దాగి ఉన్న లొసుకులు ఏంటో తేల్చాల్సిన అవసరం ఉంది అని అన్నారు. అమ్మాయి పై జరిగింది గ్యాంగ్ రేప్. దీన్ని కప్పిపుచ్చి జనాల్ని మబ్బ పెట్టే ప్రయత్నం ఎందుకు చేస్తుందో సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది. లేదంటే దేశవ్యాప్తంగా కూడా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఐద్వాగా హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు సాయిలీల, ఉమా, రేణుక, సుగుణమ్మ, యాదమ్మ,ప్రసన్న,శివమ్మ రేణుక, లలిత, భాను, ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

■ హాజరైన కూకట్పల్లి ఎమ్మెల్యే కృష్ణారావు*

**కూకట్ పల్లి విశాల భారతి :**సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374వ జయంతి జయంతి వేడుకలను పురస్కరించుకొని కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ కూకట్పల్లి ఈస్ట్ కమాన్ దగ్గర ఆయన విగ్రహానికి పూలమాల లేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణారావు మాట్లాడుతూ ఆయన వీరత్వం గురించి, నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా చేసిన పోరాటం యొక్క తీరును, ఆయన ధీరత్వాన్ని కొనియాడారు. బహుజనులందరూ ఆయన బాటలో నడవాలని కృష్ణారావు పిలుపునిచ్చారు. ఈ సంధర్భంగా ఆయన సిద్ధాంతాలను అనుసరించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# వీరత్వానికి పరాక్రమానికి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ప్రతీక

■ బండి రమేష్

**కూకట్ పల్లి,విశాల భారతి:**బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా మూసాపేట, బాలానగర్లలో ఆయన విగ్రహానికి కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రమేష్ గారు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ తెలంగాణ వీరత్వానికి, పరాక్రమానికి ప్రతీక అని కొనియాడారు. పేద ప్రజలు ఆత్మగౌరవానికి స్ఫూర్తిగా నిలిచిన సర్వాయి పాపన్న వీరగాథను పాపన్న జయంతి సందర్భంగా స్మరించుకున్నారు. ఆనాటి సమాజంలో నెలకొన్న నిరంకుశ రాజరిక పోకడలకు వ్యతిరేకంగా పేద వర్గాలను ఏకం చేసి, పాపన్న పోరాడిన తీరు గొప్పదని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం, పుష్ప రెడ్డి, నాగిరెడ్డి, శేఖర్ గౌడ్ పులి,శివ కుమార్ గౌడ్, లక్ష్మణ్,సంజీవ, కర్క పెంటయ్య, కర్క నాగరాజు, చున్ను పాషా,తదితరులు పాల్గొన్నారు.



# 'ఆయ్' టీమ్‌ను అభినందించిన మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్

మ్యాడ్ ఫేమ్ నార్నే నితిన్, నయన్ సారిక హీరో హీరోయిన్లుగా రూపొందిన చిత్రం 'ఆయ్'. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈ చిత్రం ఆగస్ట్ 15న రిలీజైంది. తొలి ఆట నుంచే సినిమా పాజిటివ్ బజ్‌తో ఇటు ప్రేక్షకులను, అటు విమర్శకులను మెప్పించి సూపర్ హిట్ టాక్‌తో మంచి వసూళ్లను సాధిస్తోంది. ఆయ్ సక్సెస్‌పై చిత్ర యూనిట్‌కు పాజిటివ్ రివ్యూస్ రావటంతో పాటు టీమ్ ఎఫర్ట్‌ను అందరూ ప్రశంసిస్తున్నారు. సక్సెస్‌ను ఎంజాయ్ చేస్తోన్న ఆయ్ టీమ్‌కు మరో అద్భుతమైన ప్రశంస దక్కింది. అదెవరి నుంచో కాదు.. మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ నుంచి. ఈ స్టార్ హీరో చిత్ర యూనిట్‌ను ప్రత్యేకంగా కలుసుకున్నారు. బాక్సాఫీస్ దగ్గర గట్టి పోటీ ఉన్నప్పటికీ 'ఆయ్' చిత్రం బ్లాక్ బస్టర్ కావటంపై ఎన్టీఆర్ చిత్ర యూనిట్‌ను అభినందించారు. తారక్‌ను చిత్ర నిర్మాత బన్నీ వాస్, హీరో నార్నే నితిన్, నిర్మాత ఎస్.కె.ఎన్, హీరోయిన్ నయన్ సారిక, అంకిత్ కొయ్య, రాజ్ కుమార్ కసిరెడ్డి కలుసుకున్నారు. ఎన్టీఆర్ వంటి స్టార్ హీరో నుంచి ప్రశంసలు దక్కటం అనేది ఆయ్ చిత్ర యూనిట్‌లో సరికొత్త ఉత్సాహాన్నిస్తుందనటంలో సందేహం లేదు. మంచి కంటెంట్‌తో తెరకెక్కిన ఈ చిత్రం బాక్సాఫీస్ దగ్గర మంచి కలెక్షన్స్‌ను రాబడుతోంది. ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో బన్నీ వాస్, విద్యా కొప్పినీడి నిర్మాతలుగా గోదావరి బ్యాక్ డ్రాప్‌లో ఫన్ ఎంటర్‌టైనర్‌గా ఆయ్ చిత్రం రూపొందింది. అంజి కె.మణిపుత్ర ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయం అయ్యారు

# 'The GOAT' పవర్ ఫుల్ యాక్షన్ ప్యాక్డ్ ట్రైలర్ రిలీజ్

దళపతి విజయ్, క్రియేటివ్ డైరెక్టర్ వెంకట్ ప్రభుల మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా మూవీ The GOAT (ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్). సెన్సేషనల్ ప్రమోషనల్ కంటెంట్ తో నేషనల్ వైడ్ గా ఈ సినిమా హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తోంది. ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్న ఈ సినిమా ట్రైలర్ ని మేకర్స్ రిలీజ్. 'గాయ్స్.. థిస్ ఈజ్ న్యూ ఎసైన్మెంట్.. మిమ్మల్ని లీడ్ చేయబోయేది ఒక కొత్త లీడర్. 68 సక్సెస్ ఫుల్ ఇంటర్నేషనల్ ఆపరేషన్స్. హోస్టేజ్ నోగోషియేటర్. ఫీల్డ్ ఏజెంట్..ఏ స్పై' అనే వాయిస్ ఓవర్ తో మొదలైన ట్రైలర్ ఆద్యంతం ఆడియన్స్ కు బ్రెత్ టేకింగ్ ఎక్స్ పీరియన్స్ ని ఇచ్చింది. విజయ్ యాక్షన్ ప్యాక్డ్ రోల్ లో డిఫరెంట్ గెటప్స్ లో అదరగొట్టారు. ట్రైలర్ చివర్లో జేమ్స్ బాండ్ ట్యూన్ ని విజయ్ హమ్ చేయడం ఎక్సయిట్మెంట్ ని పెంచేసింది. విజయ్, మీనాక్షి చౌదరి కెమిస్ట్రీ బ్యూటీఫుల్ గా వుంది. ట్రైలర్ లో ప్రశాంత్, ప్రభుదేవా, మోహన్, జయరామ్, స్నేహ, లైలా, యోగి బాబు, ప్రేమి అమరెన్ ఇంపార్టెంట్ రోల్స్ లో కనిపించారు. వెంకట్ ప్రభు స్క్రీన్ ప్లే మాస్టర్. The GOAT నేరేటివ్ అద్భుతంగా వుండబోతోందని ట్రైలర్ చూస్తే అర్ధమౌతుంది. ట్రైలర్ యాక్షన్ సీక్వెన్స్ లో నెక్స్ట్ లెవల్ లో వున్నాయి. సిద్ధార్థ నుని సినిమాటోగ్రఫీ బ్రిలియంట్ గా వుంది. యువన్ శంకర్ రాజా తన బీజీఎంతో యాక్షన్ ని నెక్స్ట్ లెవల్ కి ఎలివేట్ చేశారు. ప్రొడక్షన్ వాల్యూస్ టాప్ క్లాస్ లో వున్నాయి. ఈ పవర్ ఫుల్ యాక్షన్ ప్యాక్డ్ ట్రైలర్ సినిమాపై అంచనాలని పెంచింది. ఈ మూవీని ఎజిఎస్ ఎంటర్‌టైన్‌మెంట్ ప్రై లిమిటెడ్‌పై కల్పాతి ఎస్ అఘోరమ్, కల్పాతి ఎస్ గణేష్, కల్పాతి ఎస్ సురేష్ నిర్మిస్తున్నారు. పాన్ ఇండియా ప్రొడక్షన్ హౌస్ మైత్రీ మూవీ మేకర్స్ ఈ పాన్ ఇండియా మూవీ తెలుగు వెర్షన్‌ను గ్రాండ్ గా విడుదల చేస్తున్నారు. 'The GOAT' సెప్టెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ గా రిలీజ్ కానుంది.





# రకుల్ ప్లానింగ్ లేకుండానే హీరోయిన్ అయిందా?

రకుల్ ప్రీత్ సింగ్ కెరీర్ జర్నీ గురించి చెప్పాల్సిన పనిలేదు. టాలీవుడ్ నుంచి బాలీవుడ్ కెళ్లి సక్సెస్ అయిన భామ. టాలీవుడ్ లో ఓ వెలుగు వెలిగిన తర్వాతే అమ్మడికి బాలీవుడ్ లో అవకాశాలు వరించాయి. ప్రస్తుతం అక్కడ వరుసగా సినిమాలు చేస్తూ బిజీగా ఉంది. అయితే ఇలా సక్సెస్ అవ్వాలంటే ఏ నటికైనా ఓ ప్రణాళిక ఉంటుంది? దాని ప్రకారం ముందుకెళ్తూ భవిష్యత్ ని నిర్దేశించుకుంటారు. బ్యాక్ గ్రౌండ్ లేని భామల విషయంలో ఎలా ఉంటుందంటే? సినిమాల్లోకి రావాలంటే ముందుగా మోడలింగ్ చేయడం... చిన్న చిన్న యాడ్స్ చేయడం అక్కడ నుంచి యాడ్ ఏజెన్సీలకు వెళ్లడం... నచ్చితే సినిమాల్లో ఏ దర్శక, నిర్మాత అయినా అవకాశం ఇవ్వడం జరుగుతుంది. కానీ ఎలాంటి యాక్టింగ్ బ్యాక్ గ్రౌండ్ లేని రకుల్ ప్రీత్ సింగ్ కెరీర్ మాత్రం తాను ఏమాత్రం గెస్ చేయని విధంగా సాగుతుంది. అమ్మడు మోడల్ కాదు. 'గిల్లి' అనే కన్నడ సినిమాలో ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత 'కెరటం'తో తెలుగులో లాంచ్ అయింది. అటుపై తమిళ్ లో 'యువన్' అనే సినిమా చేసింది. ఇవేవి అమ్మడికి గుర్తింపు తీసుకు రాలేదు. కానీ తెలుగులో మాత్రం 'వెంకటాద్రి ఎక్స్ ప్రెస్' విజయంతో అమ్మడి స్టార్ మారిపోయింది. అక్కడ నుంచి వరుసగా స్టార్ హీరోల సరసన ఛాన్స్ అందుకుంది. అటుపై తమిళ్ లోనూ బిజీ అయింది. అక్కడ నుంచి హిందీలోనూ తిరుగులేని భామగా ఎదుగుతోంది. అయితే కెరీర్ ఇలా సంతోషంగా సాగిపో తుందని తానుఏ మాత్రం ఊహించలేదంటోంది. తనకు దక్కిన అవకాశాల విషయంలో అదృష్టం అనే పదం చాలా చిన్నదిగానే ఉంటుందంది. తక్కువ సమయంలోనే స్టార్ హీరోలతో కలిసి పనిచేసే అవకాశం రావడం తన అదృష్టంగా భావించింది. ఇలా జరుగుతుందని ఏనాడు కలగనలేదని....సినిమాల్లోకి రావడం..సక్సెస్ అవ్వడం అన్నీ దానంతట అదే జరిగిందని తెలిపింది.

# 'ఛాంపియన్' పూజా కార్యక్రమాలతో షూటింగ్ ప్రారంభం



యంగ్ హీరో రోషన్, స్వప్న సినిమాస్, ఆనంది ఆర్ట్ క్రియేషన్స్, కాన్సెప్ట్ ఫిల్మ్‌ల బ్యానర్‌లు సంయుక్తంగా నిర్మించనున్న పీరియాడికల్ బ్యాక్‌డ్రాప్ మూవీ 'ఛాంపియన్' కోసం నేషనల్ అవార్డ్ విన్నింగ్ డైరెక్టర్ ప్రదీప్ అద్వైతంతో చేతులు కలిపారు. ఇప్పటికే ఆసక్తికరమైన ఫస్ట్ లుక్ పోస్టర్ ద్వారా అనౌన్స్ చేసిన ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ఈరోజు పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది. కల్కి 2898 AD ఎపిక్ బ్లాక్‌బస్టర్‌ను అందించిన విజనరీ నాగ్ అశ్విన్ ఫస్ట్ షాట్‌కు క్లాప్ ఇచ్చారు. రోషన్‌ని కొత్త అవతార్‌లో ప్రెజెంట్ చేయడానికి దర్శకుడు ప్రదీప్ అద్వైతం యూనిక్ స్క్రిప్ట్‌ను సిద్ధం చేశారు. సినిమాలో డైనమిక్ రోల్ పోషిస్తున్న రోషన్ సినిమా కోసం కంప్లీట్ మేకోవర్ అయ్యారు. ఫస్ట్ లుక్ పోస్టర్‌లో చరిస్మాటిక్ గా కనిపించారు. ఈ ఈ చిత్రానికి టాప్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. ఆర్ మధి సినిమాటోగ్రఫీని నిర్వహిస్తుండగా, తోట తరణి ఆర్ట్ డైరెక్టర్. ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలు మేకర్స్ త్వరలోనే తెలియజేస్తారు.



# 'మారుతి నగర్ సుబ్రమణ్యం'లో నేను అల్లు అర్జున్ మా అన్నయ్య అని చెప్పే రోల్ చేశా

అంకిత్ కొయ్య

రావు రమేష్ కథానాయకుడిగా రూపొందిన 'మారుతి నగర్ సుబ్రమణ్యం'లో ఆయన కుమారుడిగా అంకిత్ కొయ్య నటించారు. క్రియేటివ్ జీనియస్ సుకుమార్ భార్య తబిత సమర్పణలో విడుదల అవుతున్న ఈ చిత్రాన్ని పీబీఆర్ సినిమాస్, లోకమాత్రే సినిమాటిక్స్ సంస్థలపై బుజ్జి రాయుడు పెంట్యాల, మోహన్ కార్య నిర్మించారు. లక్ష్మణ్ కార్య దర్శకత్వం వహించారు. ఆగస్టు 23న సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా అంకిత్ కొయ్య మీడియాతో మాట్లాడారు. ఆ విశేషాలు... మాది విశాఖ. గీతం యూనివర్సిటీలో బీటెక్ చేశా. స్కూల్ డేస్ వరకు సాధారణంగా ఉన్నాను. గ్రూమింగ్ అంటే కూడా తెలియదు. దీపక్ సరోజ్ అని నాకు ఓ ఫ్రెండ్ ఉన్నాడు. తను చైల్డ్ ఆర్టిస్ట్. చాలా సినిమాల్లో నటించాడు. అతని వల్ల నాకు కూడా యాక్టింగ్ మీద ఇంట్రెస్ట్ పెరిగింది. కాలేజీలో కల్చరల్ యాక్టివిటీస్ లో పార్టిసిపేట్ చేయడం స్టార్ట్ చేశా. రెండేళ్ల తర్వాత సీనియర్లు కొత్తగా వచ్చే వాళ్లకు ట్రైనింగ్ ఇవ్వమని నాకు అప్పజెప్పేవారు. అక్కడి నుంచి మెల్లగా యాడ్స్, సినిమాల్లోకి వచ్చాను. కాలేజీలో ఉండగా... అల్లు అర్జున్ గారితో ఓఎల్ఎక్స్ యాడ్ లో నటించే అవకాశం వచ్చింది. ఆడిషన్ చూసి బన్నీ గారు స్వయంగా నన్ను ఎంపిక చేశారు. మా నాన్నగారు టీచర్. మా తాతయ్య గారు హెడ్ మాస్టారుగా రిటైర్ అయ్యారు. సో, సినిమాల్లోకి వస్తానని అన్నప్పుడు నో అన్నారు. నాకు ఓ అన్నయ్య ఉన్నాడు. నా బీటెక్ అయ్యేసరికి హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ జాబ్ చేస్తున్నాడు. అప్పుడు నాన్నతో 'అన్నయ్య హైదరాబాద్‌లో ఉన్నాడు కదా! రెంట్ కట్టే అవసరం లేదు. తినడానికి ఇబ్బంది ఉండదు. వన్ ఇయర్ ట్రై చేస్తా. అవకాశాలు రాకపోతే మీరు చెప్పినట్టు ఉద్యోగం చేస్తా' అని చెప్పాను. సరే అన్నారు. 'తిమ్మరుసు', 'శ్యామ్ సింగ రాయ్', 'సత్యభామ', రీసెంట్ 'ఆయ్'తో పాటు ఇంకొన్ని సినిమాల్లో నటించాను. చిన్నప్పుడు ఇంట్లో ఏడిపిస్తారు కదా... 'నువ్వు మాకు పుట్టలేదు. ఎక్కడి నుంచో తీసుకు వచ్చాం' అని! నా క్యారెక్టర్ ఏమిటంటే... 'నేను ఈ ఇంట్లో పుట్టలేదు, అల్లు అరవింద్ కొడుకును. అల్లు అర్జున్ మా అన్నయ్య' అనుకునే టైపు. ఒకానొక సీన్ వచ్చినప్పుడు రావు రమేష్ గారిని 'మా ఇంటికి ఎప్పుడు పంపిస్తావ్' అని కూడా అడుగుతాడు. ఆ క్యారెక్టర్ నుంచి మంచి ఫన్ జనరేట్ అయ్యింది. ఇటీవల అల్లు అరవింద్ గారిని కలిశా. ఆయన 'మారుతి నగర్ సుబ్రమణ్యం' ట్రైలర్ చూశారు. అందులో నేను అరవింద్ కొడుకును అని చెబుతా కదా! 'ఏవయ్యా... నా కొడుకు అని చెప్పకొని తిరుగుతున్నావ్ అంట. తెలిసింది' అని సరదాగా అన్నారు. అల్లు ఫ్యామిలీకి, నాకు ఏదో కనెక్షన్ ఉందేమో! అల్లు అర్జున్ గారితో 'ఓఎల్ఎక్స్' యాడ్ చేశా. అల్లు అరవింద్ గారి బ్యానర్ లో 'ఆయ్' చేశా. ఈ 'మారుతి నగర్ సుబ్రమణ్యం' సినిమాలో అల్లు ఫ్యామిలీ మెంబర్ అని చెప్పే రోల్ చేశా.



# "క"లో సత్యభామగా నయన్ సారిక

యంగ్ టాలెంటెడ్ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న భారీ పీరియాడిక్ థ్రిల్లర్ "క" సినిమాలో హీరోయిన్ నయన్ సారిక సత్యభామగా ఆకట్టుకోనుంది. ఈ రోజు ఆమె క్యారెక్టర్ ఫస్ట్ లుక్ ను రిలీజ్ చేశారు. లంగావోణిలో ట్రెడిషనల్ మేకోవర్ లో నయన్ సారిక సత్యభామగా అందంగా కనిపిస్తోంది. "క" సినిమా కథలో నయన్ సారిక సత్యభామ పాత్రకు మంచి ప్రాధాన్యత ఉండనుంది. ఈ నెల 19న సాయంత్రం 4.05 నిమిషాలకు ఫస్ట్ సింగిల్ 'వరల్డ్ ఆఫ్ వాసుదేవ్..' రిలీజ్ చేయబోతున్నారు. సామ్ సీఎస్ "క" సినిమాకు ఛాట్ బస్టర్ మ్యూజిక్ చేశారు. "క" సినిమాలో నయన్ సారిక, తన్వీ రామ్ హీరోయిన్స్ గా నటిస్తున్నారు. శ్రీమతి చింతా వరలక్ష్మి సమర్పణలో శ్రీచక్రాస్ ఎంటర్ టైన్ మెంట్స్ తో బ్యానర్ పై చింతా గోపాలకృష్ణ రెడ్డి భారీ ప్రొడక్షన్ వ్యాల్యూస్ తో నిర్మిస్తున్నారు. దర్శక ద్వయం సుజీత్, సందీప్ విలేజ్ బ్యాక్ డ్రాప్ యాక్షన్ థ్రిల్లర్ కథతో "క" సినిమాను రూపొందిస్తున్నారు. ఈ సినిమా త్వరలో తెలుగుతో పాటు తమిళ, మలయాళ, కన్నడలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు తీసుకురాబోతున్నారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.